ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 23, ఏప్రిల్ 2025 16 పేజీలు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

అన్నదాతకు నష్టం కల్గితే సహించేది లేదు

మిల్లరు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టవద్దు..

7వ పేజీలో...



6వ పేజీలో...

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం


కలెక్టర్ జితేష్ వి. పాటిల్


8వ పేజీలో...

## పోలీస్ బందోబస్తుతో పెద్దమ్మ గుడి పాలక మండలి ప్రమాణస్వీకారం

- స్థానికులకు అవకాశం కల్పించ లేదని గ్రామస్థుల ఆందోళన..









# పునః ప్రారంభం నాటికి పాఠ్యపుస్తకాలు

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త

పాఠశాలలకు వేసవి సెలవులు ఈనెల 24 నుండి జూన్ 11 వరకు ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ ఏ2 పరీక్షలు పూర్తి చేశారు. విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ ఇచ్చేందుకు ఉపాధ్యాయులు ఏర్పాట్లు చేస్తున్నారు. జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందజేసి వచ్చిన మార్కులను ప్రోగ్రెస్ కార్డుల్లో నమోదు చేస్తున్నారు. ఈనెల 23న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ప్రోగ్రెస్ కార్డులు అందజేసి విద్యార్థులను గృహాలకు పంపనున్నారు. తిరిగి జూన్ 12న వేసవి సెలవులు అనంతరము పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలను అందజేసేందుకు విద్యాశాఖ అధికారులు ఇప్పటినుంచే చర్యలు చేపట్టారు. జూన్ 12న అన్ని పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలలకు యూనిఫామ్ వచ్చింది. యూనిఫామ్ క్లాత్ జిల్లా కేంద్రానికి చేరిన తర్వాత ఆయా మండల కేంద్రాలకు సరఫరా చేయడంతో యూనిఫామ్ కుట్టించేందుకు దర్జీలకు అప్పగించారు. ఒక్కొక్క విద్యార్థికి రెండు జతలు యూనిఫాం అందజేయనున్నారు. యూనిఫామ్ కూడా పాఠశాలలు పున ప్రారంభించిన రోజున అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు తోపాటు సంక్షేమ గురుకుల పాఠశాలలు జిల్లాలో ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో సుమారు లక్ష మంది వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరందరికి యూనిఫామ్ తో పాటు పాఠ్యపుస్తకాలను పున ప్రారంభం నాటికి అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టారు. అంతేకాకుండా గత విద్యా సంవత్సరం నుంచి నోటు పుస్తకాలను కూడా ఉచితంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే. సంక్షేమ గురుకులాల్లో మాత్రం ఆయా సొసైటీల నుండి ఉచితంగా నోటుపుస్తకాలను పాఠశాలలకు సరఫరా చేస్తుండడంతో ఉచితంగా విద్యార్థులకు అందజేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా గత విద్యా సంవత్సరం నుండి ఉచితంగా నోటు పుస్తకాలను అందజేస్తున్న సంగతి తెలిసిందే. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించిన మీదట విడుదలవారీగా పుస్తకాలను సరఫరా చేయనున్నారు. గత రెండు సంవత్సరాలుగా పాఠ్యపుస్తకాలపై నంబర్లు ముద్రిస్తున్నారు. పాఠ్యపుస్తకాలు పక్కదారి పట్టకుండా వరుస క్రమంలో నెంబర్లను వేస్తున్నారు. వీటి ఆధారంగా ఆయా మండలాలకు ఏఏ పాఠ్య పుస్తకాలు సరఫరా చేశారు అధికారులు రికార్డుల్లో నమోదు చేసుకుంటున్నారు. తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ మీడియం కు చెందిన పాఠ్యపుస్తకాలు పార్ట్1 గా ప్రస్తుతము సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ జడ్పీ కేజీబీవీలో చదివే విద్యార్థులకు తెలుగు ఇంగ్లీషు మీడియం పుస్తకాలను ముద్రించారు. మోడల్ స్కూల్స్ సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఇంగ్లీష్ మీడియం లోనే పాఠ్యపుస్తకాలను ముద్రించి అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన పుస్తకాలను మీడియంల వారీగా వేరువేరుగా గోదాంలో భద్రపరుస్తున్నారు. పాఠ్యపుస్తకాల్లోని ప్రతి పాఠానికి బార్కోడ్ ముద్రించడంతో సెల్ఫోన్లో స్కాన్ చేస్తే పాఠాన్ని వీడియో రూపంలో చూసుకునే అవకాశం కల్పించారు. విడతల వారీగా పుస్తకాలను ఆయా జిల్లాలకు సరఫరా చేసి పాఠశాలలు పున ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ సరిపడా పాఠ్యపుస్తకాలు అందించే దిశగా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించారు. జవాబు పత్రాల మూల్యాంకన ము పూర్తి చేశారు. ఈనెల 28న ఫలితాలను ప్రకటించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు ఆయా జిల్లాల్లో వివిధ పనులతో బిజీ అయ్యారు. పాఠ్యపుస్తకాల సరఫరా యూనిఫామ్ కుట్టించటం పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనము పూర్తి చేయించడం ఫలితాల ప్రకటనపై దృష్టి సారించడంతో విద్యాశాఖ అధికారులు బిజీగా ఉన్నారు.

అంతేకాకుండా వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఒకటి నుంచి 31 వరకు జిల్లా కేంద్రంలో 12 చోట్ల క్రీడా శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు క్రీడా శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 14 సంవత్సరాలలోపు పిల్లలకు నాలుగు క్రీడా అంశాల్లో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శిబిరాల నిర్వహణపై అధికారులు దృష్టి సారించారు.



## ఖమ్మం నగరంలో ఎంపీ సుడిగాలి పర్యటన

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఖమ్మం పట్టణం లో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. మొదట ఖమ్మం రైల్వే స్టేషన్ కు వెళ్లి అక్కడ జరుగుతున్న పెండింగ్ లో వున్నపనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎఫ్ సి ఐ గోడన్ లో హమాలీ ల రైల్వే ఆధునికీకరణ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రయాణి కులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి .. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ కు ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి ఆదేశించారు... రైల్వే స్టేషన్ లో ఎస్కులేటర్, ఇతర నిర్మాణాల పరిశీలన చేశారు... స్టేషన్ ఎదుట స్టాల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి . టీ తాగారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఈ అఖిల్, సీసీఐ ఎండీ.జావిద్, ఇతర రైల్వే అధికారులు మోహన్ కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఐఎన్టీయూ సీ నాయకులు, ఖమ్మం కాంగ్రెస్ సీనియర్ నాయకులు , ముస్తఫా జిల్లా నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు టీ షర్టు పంపిణీ చేసిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల గాంధీ పార్క్ నందు మంగళవారం కార్పొరేషన్ గార్డెనింగ్ కార్మికులకు ఏకరూప దుస్తులను (గ్రీన్ టీషర్ట్)నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు. కార్పొరేషన్ పరిధిలో డివైడర్లు పార్కు నందు పనిచేసే కార్మికులకు టీ షర్ట్ లను అందజేశారు. గార్డెనింగ్ వర్కర్ గా గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో ఈ గ్రీన్ టీషర్టులను అందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కార్మికులు వారి యొక్క సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు పని వేళలను మార్పు చేయాలని కోరారు.పారిశుద్ధ్య కార్మికుల మాదిరిగా వేతనము లో వెయ్యి రూపాయలు పెంచవలసిందిగా కోరారు.పెరిగిన ఎండల దృశ్య మే నెల వరకుఉదయం 6 గంటలకు పనిలో చేరి మధ్యాహ్నం ఒంటిగంటకు పని ముగించాలని, వెయ్యి రూపాయలు వేతనంలో అందేలా కృషి




చేస్తామని, పనిముట్లు, చేతి గ్లౌజులు, త్రాగటానికి నీళ్ల బాటిల్స్ మేయర్ అందజేస్తామన్నారు. ఖమ్మం నగరంలోకి ప్రవేశించినప్పుడు మొట్టమొదటిసారిగా అందంగా కనిపించేవి డివైడర్లు ఆ డివైడర్లు అందంగా కనిపించడానికి మీ యొక్క శ్రమ ఎంతగానో ఉంటుందని అన్నారు.ఖమ్మం నగరాన్ని సుందరీకరణ చేయడంలో ప్రతి ఒక్క గార్డెనింగ్ వర్కర్లు భాగస్వాములై బాధ్యత డివైడర్లు పార్కులు అందంగా ఉంచాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, సతీష్ , గార్డెనింగ్ సూపర్వైజర్ చంద్రశేఖర్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### ప్రజల ప్రాణాలు విలువైనవి, వాటిని కాపాడుకుంటాం....

### ఎమ్మెల్యే నాగరాజు.

హసన్ పర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయం నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు రోడ్డు చిన్నగా, మూల మలుపులు ఎక్కువగా ఉండటం వలన జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించుటకు స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నడుం బిగించాడు. ఈ మధ్యకాలంలో అనేక మంది యువకులు ఈ మార్గంలో ప్రమాదవశాత్తు చనిపోవడం ప్రత్యక్షంగా చూసిన ఎమ్మెల్యే తక్షణమే నివారణ చర్యలు చేపట్టుటకు కార్పొరేషన్ , ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ సమన్వయంతో మంగళవారం ప్రమాదం జరిగే స్థలాలను పరిశీలించాడు. తాను గెలిచినప్పటి నుంచి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇట్టి సమస్యను తన దృష్టికి తీసుకురావడం, ఈ మధ్యకాలంలో ఎక్కువ మంది పిల్లలు చనిపోవడం తనను కలిసి వేసిందని దీంతో ఎలాగైనా ఈ ప్రమాదాలను ఆపాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో రెండు కోట్ల రూపాయలతో తాత్కాలిక పనులను చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## భూ భారతి చట్టంతో రైతుకు మేలు.

### ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు.

మంగపేట ఏప్రిల్ 22, ప్రభాత వార్త.

సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు అందజేస్తాంరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కగత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ది చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కానిపక్షంలో ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించు కోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో, వాహనాలకు అంతరాయం కలిగిస్తున్న వ్యక్తులకు జరిమానా....

**కొత్తగూడెం, ఏప్రిల్ 22 – ప్రభాతవార్త:**

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్ఐ, డి. రాఘవయ్య వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక్కరు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా అతనిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి కేసులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించాడు . మరియు కొత్తగూడెం రెండవ టౌన్ ఎస్. హెచ్. ఒ. టీ. రమేష్ కుమార్ వాహన తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి అతిగా మద్యం తాగి వాహ్నన నడుపుచుండగా బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువుగా కొత్తగూడెం కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా జరిమానా అతను చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ వాహన తనిఖీ చేయుచుండగా మద్యం త్రాగి 7 గురు వాహనములు నడుపుచుండగా వారిని పరీక్షించగా మద్యం తాగినట్టు రుజువు కాగా వారిని కోర్ట్ లో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించిన ఏడుగురికి జరిమానా విధించగా చెల్లించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై జి. రమణారెడ్డి వాహనతనిఖీ నిర్వహిస్తుండగా బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్టు రుజువు కాగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా ఒక్కరికి జరిమానా విధించారు.

## ఇష్ట రీతిన ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు: డీఎస్పీ

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 22 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా అనుమతులు లేకుండా ఎవరైనా ఇష్ట రీతిన హోర్డింగులు కడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో కొందరు రోడ్ల పక్కన, డివైడర్లకు మధ్య ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కడుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నది. అంతే కాకుండా వర్షాలు, ఈదురు గాలులు నేపథ్యంలో ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు తెగిపోయి ప్రమాదాలు సంభవించే అవకాశాలు కూడా ఉన్నాయి. కాబట్టి మున్సిపాలిటీ లేదా పంచాయతీ అధికారుల అనుమతి తీసుకున్న ప్రకారం వారు కేటాయించిన స్థలాల్లోనే ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరుగుతుంది. ఇక మీదట ఎవరైనా ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా, రోడ్డు ప్రమాదాలకు, ఇతర ప్రమాదాలకు కారకులయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎలాంటి పుట్టినరోజు, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన, బ్యానర్లను అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన, ప్రమాదాలకు కారణమయ్యేలా ఏర్పాటుచేసిన వారిపై ఖచ్చితంగా చర్యలు తప్పవు. అంతేకాకుండా ఆ ఫ్లెక్సీలు, హోర్డింగులు ప్రింటింగ్ చేసే వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ఫలితాలపై అభినందించిన కలెక్టర్

**కొత్తగూడెం, ఏప్రిల్ 22 – ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెలువడిన సందర్భంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఐఈఓ హెచ్ వెంకటేశ్వరరావు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫలితాలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఫెయిల్ అయిన వారు నిరాశ పడకూడదని ఇలాంటి ఫెయిల్యూర్స్ ఏ జీవితంలో ఎన్నో గుణపాటాలు నేర్పుతుందని దానివల్ల ఎన్నో శిఖరాలను అధిరోహించవచ్చని తెలియజేశారు. త్వరలో జరగబోవు అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామినేషన్లో పాల్గొని ఉత్తీర్ణులు అవ్వాలని తెలియజేశారు



## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో జీకేవోసీ గని మేనేజర్‌కు వినతి

**రుద్రంపూర్, ఏప్రిల్ 22 – ప్రభాతవార్త:**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని గౌతమ్ కానీ ఓపెన్ కాస్ట్ గని మేనేజర్ మురళి గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. టీబీజీకేఎస్ దశల వారి పోరాటంలో భాగంగా మంగళవారం గని మేనేజర్లకు డిపార్ట్మెంట్, హెడ్‌లకు రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసన వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, టీబీజీకేఎస్ యూనియన్ కార్మిక నాయకులు పాల్గొని పలు సమస్యలను విన్నవించారు.సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దు, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి, రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి, వంటి డిమాండ్లతో... వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ యూనియన్ సెంట్రల్ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, పిట్ సెక్రటరీలు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రాజ్‌కుమార్, బ్రాంచ్ సెక్రటరీలు ఈశ్వర్, అశోక్, వెంకట్రావు, రాజేష్, సాగర్, రమేష్, రాజేందర్, రాజేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సురేష్, రామాచార్, కరీం, నాగరాజు, చారి, రఫీ, రెహమాన్ శ్రీనివాస్, హనుమంతు కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్లతో సమావేశం

**కొత్తగూడెం, ఏప్రిల్ 22 – ప్రభాతవార్త:**



జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లతో డీఎంహెచ్‌వో ఇంచార్జి డాక్టర్ జయలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ... ప్రతి గర్భిణికి ఏఎన్‌సీ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించి అన్ని రకాల సేవలు అందించాలని కోరారు. ప్రతి కార్యక్రమాన్ని వారి వారి పరిధి లో పనిని సమానముగా పంచుకొని విజయవంతం చేయాలని తెలిపారు, ప్రతి ఏఎన్‌సీ వీలైనంత తొందరగా నమోదు చేయాలనీ, హైరిస్క్ కేసులను గుర్తించలన్నారు. ప్రతి గర్భిణీకి రక్త హీనత ఉన్నదా అని పరిశీలించాలన్నారు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో కాంపుల సంఖ్య నార్మల్, సిజేరిన్ తెలుసుకోవలన్నారు. ఆశ కార్యకర్త కాన్పు కోసం గర్భిణీకి తోడుగా వెళ్లాలన్నారు, పుట్టిన ప్రతి పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. ఎన్‌సీడీ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. మలేరియా, డెంగ్యు, కేసులు పెరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బాలాజీ, డాక్టర్ మధువరుణ్, డాక్టర్ చైతన్యలు పాల్గొన్నారు .

## నేరాలు-దారుణాలు

## మహిళా అదృశ్యం

**దమ్మపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన మహిళ కనిపించడం లేదని మంగళవారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదుచేసినట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన శిరీష భర్త చనిపోవడంతో దమ్మపేట మండలం మొద్దుల గూడెం గ్రామంలో తన తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఈనెల 16వ తేదీ ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదని చుట్టుప్రక్కల గ్రామాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని తల్లి వాడపల్లి నిర్మల పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## టాటా ఏసీ బోల్తా...

**- ఒకరు మృతి**

**- మరొకరు పరిస్థితి విషమం..**

**సత్తుపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన యువకులు ఏంసూరు మండలం కొండే గట్టు గ్రామానికి టాటా ఏసీ లో వెళ్తుండగా మూల మలుపు తిరుగుతుండగా టాటా ఏసీ పల్టీ కొట్టటం జరిగింది ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొక వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రాయుడుపాలెం సమీపంలో మంగళవారం జరిగింది. ఎస్సై వీరప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన తిరుపతి విజయ్ కుమార్ గుంజ అజయ్ కె వెంకట సాయి వర్ధన్ కుమార్ టాటా ఏసీ నెంబర్ ఏపీ 31 టిహెచ్0032 గల వాహనం పై మండలంలోని కొండగట్టు గ్రామం కు డెకరేషన్ సామాగ్రితో వెళుతుండగా డ్రైవర్ అతి వేగంగా నడుపుతూ రాయుడుపాలెం మూలమలుపు తిరగగానే స్టీరింగ్ ఊడిపోవడం వల్ల అదుపుతప్పి టాటా ఏసీ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో టాటా ఏసీ లో ఉన్న ముగ్గురు యువకుల్లో తిరుపతి విజయ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా గుంజ అజయ్ కు తీవ్ర గాయాలు అవటంతో సత్తుపల్లి ఏరియా వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. కళ్ళ ముందు తిరుగుతు చేతికొచ్చిన కొడుకు రోడ్డు ప్రమాదంలో అస్మాత్తుగా మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించటంతో పలువురు విషాద ఛాయల్లో మునిగిపోయారు. మృతుని తల్లి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరప్రసాద్ తెలిపారు.



ప్రమాదంలో మృతి చెందిన యువకుడు

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల ప్రభంజనం

బూర్గం పహాడ్, ఏప్రిల్ 23,(ప్రభాతవార్త):
తెలంగాణ ప్రభుత్వము ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం 2025 ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఈ ఫలితాలలో బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు . తమకు తామే సాటి అని మరోసారి నిరూపించారు . కళాశాలలో ప్రథమ సంవత్సరానికి సంబంధించిన 68 మంది విద్యార్థులు హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 118 మంది హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం.జనరల్,ఒకేషనల్ విభాగాలలో ప్రథమ స్థానం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు బైపిసి లో దుర్గ సంజన,922/1000, హెచ్ లో హెచ్ ఈ సి లో





622/1000 ఎ. హేమలత. మేఘన 835/1000, ఎం పి సి లో ఎడారి అగస్టీన్ 849 /1000, ఎం ఎల్ టి లో అనురాధ 868/1000. సి టి లో 802/1000. ప్రథమ సంవత్సరం హెచ్ ఈ సి లో అనుశ్రీ, 274/500, సీఈసీ లో రఘు 280/500, ఎం ఎల్ టి లో జ్యోతిర్మయి447/500. సి.టి.లో శ్రీ లక్ష్మి 424/500 , ఎంపీసీలో తేజ 410/470 జిల్లాస్థాయిలోనే ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా అభినందించారు. కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

**-ప్రభుత్వ కళాశాలలో ఎంపీసీలో టాప్ అగస్టీన్**

తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలు లో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీసీ గ్రూప్ లో కాలేజీ టాపర్గా నిలిచిన ఎడారి అగస్టీన్ మండల కేంద్రానికి చెందిన ఓ పత్రిక విలేకరి ఎడారి రమేష్ కుమారుడు అగస్టీన్ 845 మార్కులు ఎంపీసీ గ్రూపులో సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.




## హైందవ భక్తి కళా సమేళనం ప్రచార గోడపత్రికల ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి మంగళవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి క్షేత్రాన్ని సందర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భజన గురువులు, బృంద సమేతంగా విజయశంకర స్వామి వారికి ఆహ్వానం పలికారు. తిరుపతి తరహాలో యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలని, మే 7వ తేదీన ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయశంకర స్వామి నేతృత్వంలో జరగబోవు హైందవ భక్తి కళా సమ్మేళనంకు వేలాది భక్తులు తరలి రావాలని పిలుపునిస్తూ సంబంధిత ప్రచార గోడపత్రికలను భద్రాచల రాముని సన్నిధిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ అధికార ప్రతినిధి (హెచ్పిఇ) మల్లికార్జునవల్లభ, జైభారత్ బీసీ పోరాటవేదిక తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్జాసి వీరన్న, విశ్వబ్రాహ్మణ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు నరసింహాచారి, ఎవిఎన్ చారి, శ్రీను, జైభారత్ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్జాసి రాజు, భజన గురువు పద్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కరిజం పై జరిగే దాడిని ఎదుర్కోవాలి

చర్ల, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త ) :
అంబేద్కరిజం పై జరిగే దాడిని ఎదుర్కొంటూ, భారత రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా అందరూ ఏకమై అంబేద్కర్ వాదాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ బడుగు బలహీన వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.చర్ల మండల పరిధిలోగల లింగాపురం గ్రామంలో భద్రాచలం నియోజకవర్గానికి చెందిన జాతీయ మాల మహానాడు నాయకుడు కొంగూరు సత్యనారాయణ ఇంట్లో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన రాష్ట్ర,జిల్లా నాయకులతో కలిసి హాజరయ్యారు.అనంతరం జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి తండ్రిగారైన మాల మహానాడు సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఎడెల్లి చంద్రం స్వర్గస్తులైన వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం చర్ల మండల కేంద్రంలో జరిగిన జాతీయ మాల మహానాడు కార్యకర్తల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మనువాదం కోసం అంబేద్కర్ వాదాన్ని విచ్ఛిన్నం చేయడానికి మనువాద శక్తులు ప్రయత్నిస్తున్నాయని, దీనిని జాతీయ మాల మహానాడు కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో ప్రాథమిక హక్కులకు తూట్లు పొడిచి అస్థిరతకు బాటలు వేస్తున్నారని,రాజ్యాంగం లోనే మన హక్కుల పేజీని ఒక్కొక్కటిగా చింపేస్తున్నారని ఆరోపించారు. యువత అంబేద్కర్ వాదాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగానే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ వాదులు రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి,జిల్లా ఇన్ ఛార్జ్ అసాద భాస్కర్, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్ల వినోద్,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు బోడ దివ్య, కార్యదర్శి మద్దేటి జయ, చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు,ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, కొత్తగూడెం నియోజకవర్గ సీనియర్ నాయకులు గుడివాడ రాము, దాసరి అశోక్, కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కెందెం రాము,భద్రాచలం నియోజకవర్గ సీనియర్ నాయకులు కారంపూడి సాల్మన్, తోటమల్ల విజయరావు, కొంగూరు సత్యనారాయణ, తోటమల్ల వరప్రసాద్, బూర్గంపాడు నియోజకవర్గ నాయకులు పల్లంటి హరీష్, కూరపాటి దాస్, బొజ్జ వెంకటేశ్వర్లు, సెనగ సాంబశివరావు,బర్ల చింటు,బోళ్ల నాగేశ్వరరావు, బిల్లా రవి, గుడిపాటి సంతోష్, జిల్లా యువజన సంఘం నాయకులు మెల్లం పురుషోత్తం,ఉండేటి సృజన్,మహబూబాద్ జిల్లా నాయకులు వెంకటాద్రి, చిన్న హరి,చర్ల మండల నాయకులు కొంగూరు ప్రదీప్, తడికెల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో బ్రిలియంట్ ప్రభంజనం

సారపాక, ఏప్రిల్ 23 ,ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో సారపాక బ్రిలియంట్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులు కు 989 మార్కులు సాధించింది. ఫస్ట్ ఇయర్ ఎం పి సి లో 470 మార్కుల కు గాను 461 మార్కులతో ఎన్ వెంకట సాయి గణేష్ అగ్రస్థానంలో నిలిచారు అదే విధంగా మొత్తం విద్యార్థులు 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ మన సారపాక లో స్టేట్ మార్కులు రావడం గర్వంగా ఉంది అన్నారు..అధ్యాపకులు విద్యార్థుల ని అభినందించారు అనంతరం విద్యార్థులకు స్వీట్స్ మిఠాయిలు తినిపించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి -సిపిఎం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరం పంచాయతీ కన్నాపురంలో ఇంటింటి సర్వే చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామసభల్లో దరఖాస్తు పెట్టిన అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త కార్డులలో కుటుంబాలను ఆడ్ చేయటం లేట్ అవ్వటం వల్ల చాలామంది లబ్ధిదారులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. దీనివలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకానికి చాలామంది అర్హులుకి అందక నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకతీతంగా, పారదర్శకంగా, నిజమైన అర్హులకు అందాలని లేకపోతే సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తుందని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో ఎక్కడా కూడా వీధిలైట్లు వెలగడం లేదని వెంటనే వీధిలైట్లు వేయాలని ఆయన కోరారు. వేసవి కాలం కావడంతో మిషన్ భగీరథ నీరుని మరి కొంచెం ఎక్కువ సేపు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం, చంద్రయ్య, మాజీ ఉపసర్పంచి గుడ్ల రాంబాబు, ఇమ్మని రాజేశ్వరి, బుజ్జి,దేగల శివ, నాగుల లక్ష్మి, గార బేబీ, అనసూర్య, సిద్ధి నరసింహారావు, జక్కా అనిల్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో ములకపాడు విద్యార్థిని ప్రతిభ

**-దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టాపర్గా నిలిచిన విద్యాహాసిని**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ములకపాడు గ్రామానికి చెందిన గుంటక విద్యాహాసిని ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కాలేజీ టాపర్గా నిలిచింది. 954 మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 144 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయగా 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 98 మంది విద్యార్థులకు గాను 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో గుంటక విద్యాహాసని ప్రథమ స్థానం సాధించగా, గుంటక కీర్తన 934 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో సిద్ది సింధు ఎంపీసీలో 422 మార్కులతో టాపర్గా నిలవగా, మడకం శ్రావణి బైపీసీలో 378 మార్కులు సాధించింది. తెల్లం వైష్ణవి హెచ్ఈసీలో 380 మార్కులు సాధించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో టాపర్గా నిలిచిన గుంటక విద్యాహాసిని గత సంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినిలు టాపర్గా నిలవడంతో కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్.కృష్ణవేణి, పలువురు అధ్యాపకురాలు, అధ్యాపకేతర సిబ్బంది వారిని అభినందించారు.

## ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనసన్మానం

చర్ల, ప్రభాతవార్త :



ఎంపీయూపీఎస్ జంగాలపల్లి వాణి చక్రకుమారి (ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం) ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి పి.వి.రమణ మాట్లాడుతూ ఆమె చేసిన 41 సంవత్సరాల సర్వీస్ లో ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దారని, ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సకినం బాలకృష్ణ,రామలక్ష్మి, జడ్పీహెచ్ఎస్ చినమిడిసిలేరు కాంప్లెక్స్ హెచ్ఎం, రవికుమార్, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు దుమ్ముగూడెం మండలంలో సదస్సు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025పై దుమ్ముగూడెం మండలంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని నడికుడి కాళికాదేవి ఆలయ సమీపంలో ఉన్న వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం జరుగుతుందని, కొత్త ఆర్వోఆర్ చట్టంపై ప్రజాప్రతినిధులు, రైతులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని తహసిల్దార్ దుమ్ముగూడెం మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సింగరేణిలో మెరిట్ స్కాలర్ షిప్ రూ.10 వేల నుండి 16 వేలకు పెంపు

**- కనీస అర్హత 2 వేల ర్యాంకు నుండి 8 వేల ర్యాంకు వరకు అవకాశం**

**- ఉత్తర్వులు జారీ చేసిన యాజమాన్యం**

కొత్తగూడెం, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:

2025 ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికుల, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు ఇస్తున్న వార్షిక స్కాలర్ షిప్ మొత్తాన్ని 10 వేల నుండి 16 వేల రూపాయలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కనీస ర్యాంక్ 2000 లోపు నుండి 8000 లోపు వరకు పెంచినట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసింది. కార్మికుల పిల్లలను ఉన్నత చదువుల పట్ల ఆసక్తి పెంచడానికి, ప్రోత్సహించడానికి 1998లో ఈ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టారు. 2000 లోపు ర్యాంకు సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే దీనిని వర్తింపజేశారు. అన్ని ఏరియాల నుండి అర్హులు ఉండి దరఖాస్తులు స్వీకరించి, సదరు విద్యార్థి చదివే కోర్సు పూర్తయ్యేంతవరకు ఏడాదికి 6000 రూపాయలు చొప్పున స్కాలర్ షిప్ ను కంపెనీ ప్రతి ఏడాది అందిస్తూ వచ్చింది. స్కారల్ షిప్ మొత్తాన్ని పెంచాలని వచ్చిన విజ్ఞప్తి మేరకు 2010లో దీనిని 10 వేల రూపాయలకు పెంచారు. కాగా ఇటీవల గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో స్కాలర్షిప్ గా చెల్లించే మొత్తాన్ని రూ.10 నుండి రూ.16 వేలకు పెంచాలని, స్కాలర్షిప్ వర్తింపును కూడా 2000 ర్యాంకు లోపు నుండి 8000 ర్యాంకు లోపు వరకు పెంచాలని గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. దీనికి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. ఆయన ఆదేశం మేరకు సవరించిన స్కాలర్ షిప్ నకు సంబంధించిన సర్క్యులర్ ను డైరెక్టర్ పా జారీ చేశారు. ఈ ఉత్తర్వులు 202425 విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వర్తిస్తుందని, ఈ మేరకు అన్ని ఏరియాల నుండి జూన్ 15 లోపు దరఖాస్తులు పంపించాలని డైరెక్టర్ పా వెల్లడించారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షల్లో 8 వేల ర్యాంకు వరకు సాధించిన వారికి వారి కోర్సు పూర్తయ్యేంత వరకు ఏడాదికి 16,000 చొప్పున స్కాలర్ షిప్ గా సంస్థ చెల్లిస్తుందని, అలాగే జేఈఈ మెయిన్స్ (ఎన్.ఐ.టి), ఎయిమ్స్, బిట్ సాట్ (బిట్స్ పిలాని) లో ప్రవేశం పొందిన వారికి అత్యుత్తమ ర్యాంకు ఆధారంగా స్కాలర్ షిప్ ను వర్తింపజేయనున్నామని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేస్తుంది.

# న్యాయం, ధర్మం,నీతి నిజాయితీగా జీవించడమే నిజమైన దైవ భక్తి

**- పివికే పై ఇంక్లైన్ గని మేనేజర్ శ్యాం ప్రసాద్.**

రుద్రంపూర్, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:



పండుగలు మనిషిని మనిషిగా మానవతా విలువలు కలిగిన మంచి వాడిగా ఉండేందుకే శిక్షణ ఇస్తాయని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ పివికే పై ఇంక్లైన్ గాని మేనేజర్ శ్యాం ప్రసాద్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈ రోజు గనిలో జరిగిన "ఈద్ మిలాఫ్ " కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ కలిసి పండుగలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. జమాతే ఇస్లామి హింద్ సభ్యులు. షేక్ అబ్దుల్ బాసిత్ ముఖ్య వక్తగా హాజరయ్యి మాట్లాడుతూ రంజాన్ ఉపవాసాలు ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని ఆకలితో అల్లాడే పేదవారికి సహాయం చెసే గుణాన్ని అలవర్చుకునేలా చేస్తాయని అన్నారు. తల్లిదండ్రుల పట్ల మంచితనం తో వ్యవహరించాలి అని, బంధువులతో ఇరుగు పొరుగు వారితో సత్సంబంధాలు కలిగి ఉండటమే నిజమైన ఆరాధన అని అన్నారు. కార్మిక సంఘాల నాయకులు మల్లికార్జున్, రజాక్ మాట్లాడుతూ, కులమత భేదం భావం లేకుండా అందరూ కలిసి అన్ని పండుగలను జరుపుకునే సంప్రదాయం కేవలం కొత్తగూడెం ఏరియా లోనే ఉండటం గర్వకారణం అని అన్నారు సినీయర్ ఇంజినీర్ నజీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ కిషోర్ వెల్ఫర్ఆ ఫీసర్ హరీష్, షకీల్, ఇంజనీర్లు శ్రీనివాస్, కార్మిక సంఘాల నాయకులు గట్టయ్య, రాజయ్య, వీరాస్వామి, హుమాయున్, అంజనేయులు, వీరభద్రం, ఆసీఫ్, ఈద్ మిలాఫ్ కమిటీ సభ్యులు రఫీ, జానీ, ఖాజా పాషా, రబ్బానీ, అతర్ అలి, అక్బర్, సమీర్, మనోహర్, సలీం ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మీ పథకంతో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి

**- సంక్షేమ బోర్డు చట్టంకు రవాణారంగం కార్మికులు ఉద్యమించాలి**

**- సమిష్టి పోరాటాలతో హక్కులను సాధించుకోవాలి**

**- ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు సాబీర్‌పాషా**

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహాలక్ష్మీ పథకంతో నష్టపోయిన ఆటో, రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలని, నష్ట నివారణగా ప్రతి కార్మికుడికి నెలకు రూ.12వేలు పరిహారం అందించి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డులో ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన అడ్డా ఏర్పాటు చేశారు. అడ్డా ప్రారంభం సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్మికుల సమావేశంలో అయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరుగుతున్న పోరాటాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరక్ష్యం చేస్తోందని, ప్రజల సంక్షేమానికి అవసరమయ్యే చట్టాలు కాకుండా ఇబ్బందులకు గురిచేసే చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డుకు ఉద్యమాల ఉదృతిని పెంచాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఆటో కార్మికులకు ప్రప్రాధాన్యత ఇవ్వాలని, భీమా సౌకర్యం, పెన్షన్ పథకాలు అమలుచేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పరిస్కారానికి కృషి చేయాలని యూనియన్ నాయకత్వానికి సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, ఏఐటిసి జిల్లా కార్యదర్శి గెద్దాడి నగేష్, మాజీ కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, పి. సత్యనారాణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, యూనియన్ జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, ఉపాధ్యక్షులు ఆరేల్లి కృష్ణ, నాయకులు గాబ్రియేల్, ఎస్డి పాషా, గోవర్ధన్, సాయి, నరేష్, బాబూరావు, శ్రీనివాస గౌడ్, విజ్జి, బాబు రావు, చాతకొండ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# గట్టుమల్ల పంచాయతీని సందర్శించిన డీపీవో

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:

జిల్లా పంచాయతీ అధికారి మండలంలోని గట్టుమల్ల పంచాయతీని మంగళవారం సందర్శించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేశారు. పారిశుధ్య నిర్వహణ, అవెన్యూ ప్లాంటేషన్ సక్రమంగా నిర్వహించడం, ప్రతీ ఇంటికి ఇంకుడు గుంటలు నిర్మించాలని, హ్యాండ్ బోర్లు రిపేరు



చేయించాలని, నీళ్ల సమస్య రాకుండా చూసుకోవాలని, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ లేబర్ పెంచాలని, వేజ్ రేట్ పెంచాలని కార్యదర్శులకు తగు సూచనలు చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రామవరం ఎంసీహెచ్‌ను సందర్శించిన ఇంచార్జి డీఎంహెచ్‌వో



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని రామవరంలో ఉన్న మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇంఛార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్యశాకధికారి డాక్టర్ జయలక్ష్మి మంగళవారం సందర్శించారు. అక్కడ ఉన్న సమస్యలు, రోగుల అవసరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రోగులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చికిత్య అందించాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. గర్భిణిలు అందరికి స్కానింగ్ నిర్వహించాలని కోరారు. పీసీపీఎన్డీటీ యాక్టు ప్రకారంగా రికార్డ్స్ నిర్వహించాలని తెలిపారు. ఈ తనికిలో డాక్టర్ బాలాజీ , డిప్యూటీ డెమో పయజ్ మొహినుద్దిన్, డాక్టర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడు

**- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో పాల్వంచ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లిక్కి కోటేశ్వరరావు కుమారుడు లిక్కి విశ్రుత్ 994 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు సదరు విద్యార్థి లిక్కి విశ్రుత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

**- కలెక్టర్ జితేష్ వి.పాటేల్**

అన్నప్పరెడ్డిపల్లి (చంద్రుగొండ) ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టంతో భూ సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటేల్ అన్నారు.మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు మంగళవారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమక్షంలో భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో రూపొందించిన అంశాలు గురించి క్షుణ్ణంగా ప్రజలకు వివరించారు.ఏమైనా భూ సమస్యలు తలెత్తితే తహశీల్దార్ కార్యాలయంలోనే పరిష్కారం అవుతాయని అక్కడ పరిష్కారం కానీ సమస్యలుంటే ఆర్డీవో,కలెక్టర్ కార్యాలయాల్లో పరిష్కరిస్తారని అన్నారు.భూ భారతి చట్టంపై ఏమైనా అనుమానాలు అపోహలు ఉంటే నివృత్తి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా రాజాపురం రైతు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి భూ భారతి నూతన చట్టంతో సాగులో ఉన్న రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చట్టం అమలు చేయాలని కోరారు.సాగులో ఉన్న ప్రతి రైతుకు ఈ చట్టం ద్వారా న్యాయం



జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం రైతుల చుట్టం లాంటిది అని ఎంతోమంది మేధావులతో ప్రభుత్వం చర్చలు సమీక్ష నిర్వహించి ఈ చట్టం రూపొందించారు అని అన్నారు.త్వరలో ప్రతి గ్రామంలో రెవెన్యూ గ్రామ సభలు ఏర్పాటు చేసి భూ సమస్యల పరిష్కారం చేస్తామన్నారు.రైతులందరికీ భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన తర్వాతే అధికారులు భూమి వద్దకు వస్తారని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఎలా ఉన్నదో ఈ చట్టం ద్వారా డిజిటల్ భూ భారతి కార్డు ఉంటుందని అన్నారు.ఈ చట్టం ద్వారా నిజమైన సాగుదారుడికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డిఓ మధు అశ్వరావుపేట ఏడిఏ రవికుమార్ తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష, పలు శాఖల అధికారులు,నాయకులు వనమా గాంధీ,పర్స వెంకటేశ్వరావు,వేముల రమణ,కట్ట శివ,దుబాకుల రాము, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి,గణపతి రెడీ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:



రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన మార్గదర్శకాలపై సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు కమిటీ సభ్యులు తమ మండలాల్లోని కార్యాచరణ రూపొందించుకొని ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలన్నారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లా స్థాయి కమిటీకి జాబితాలో అందించాలని ఆదేశించారు. బ్యాంకర్ల సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు



పుస్తకం, సదరం సర్టిఫికెట్ మరియు ఇతర దృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జనాభా ప్రాతిపదిక కలిగిన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, ఒకే గ్రామంలో ఒక యూనిట్కు ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆయా కార్పొరేషన్ల అధికారులు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో పాల్గొనాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ సంబంధిత యూనిట్ల స్థాపనకు ప్రజలకు అవగాహన కల్పించాలని, చేపల పెంపకం యూనిట్లను ఈ పథకం ద్వారా స్థాపించడం ద్వారా వారి యొక్క ఆర్థిక పురోగతి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా పాడి పరిశ్రమలు స్థాపనకు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. యువ వికాసం అమలకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు మరియు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కస్తూర్బా గాంధీ బాలికల హవా..

**- ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సులో 100 శాతం ఉత్తీర్ణత...**

**- విద్యార్థులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన స్పెషలాఫీసర్ కవిత**

చంద్రుగొండ ప్రభాతవార్త :

ప్రభుత్వ కళాశాల కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల విద్యార్థినీ లు ఇంటర్ ఫలితాల్లో బాలికలు హవ ఏకంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థినిలు విజయకేతనం ఎగురవేశారు. సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ. మొదటి సంవత్సరం సిఈసి లో 12 మంది పరీక్షలు రాయగా 10 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిహెచ్ డబ్ల్యు లో 23 మంది పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ సిఈసిలో 15 మంది పరీక్షలు రాయగా 13 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిహెచ్.డబ్ల్యు లో 27 మంది పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం దృతీయ సంవత్సరం ఎంపిహెచ్.డబ్ల్యు లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా,



మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం సీఈసీ లో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. అన్నారు మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినీ లు ఎన్ వెంకటలక్ష్మి ఎంపిహెచ్.డబ్ల్యు దృతీయ సంవత్సరం 1000/910 మార్కులు, ఏ శ్రావణి సిఇసి ద్వితీయ సంవత్సరం 1000/894 మార్కులు, వి రాజేశ్వరి సిఈసి మొదటి సంవత్సరం 500/431 మార్కులు, జి రాణి ఎంపిహెచ్.డబ్ల్యు మొదటి సంవత్సరం 500/469 మార్పులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. మొదటి ద్వితీయ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత పెరిగి 95 శాంతం ఉత్తీర్ణత సాధించారు. దీంతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.




## నూతన పాలకమండలి ఏర్పాటు

పాల్వంచ, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణలో జగన్నాథపురం గ్రామ దేవత పెద్దమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ను మంగళవారం ఈవో రజిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ... అమ్మవారి దీవెనలతో నేడు నేను ప్రమాణ స్వీకారం చేశాను ఇది నా బాధ్యతగా స్వీకరిస్తూ భక్తులకు ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా పరిపూర్ణమైన మనసుతో అమ్మవారికి సేవలు చేస్తూ ఆలయం అభివృద్ధి కొరకై పాటుపడతానంటూ తెలియజేశారు. ధర్మకర్త చీకటి కార్తీక్ మాట్లాడుతూ గతంలో జరగవలసిన మా ప్రమాణ స్వీకారం చిన్న చిన్న సంఘటనల వల్ల ఆలస్యమైనదని ప్రస్తుతం ఆలయ అర్చకులతో కలిపి 15 మంది సభ్యులతో ఏర్పాటు కావలసిన పాలకమండలి 14 మందితో ఏర్పాటవ్వడం దీనిలో స్థానికులకు చోటు దొరకపోవడం పట్ల మేము కూడా చింతిస్తూ దీనిపై దేవాదాయ శాఖ వారితో మాట్లాడడం జరిగినది ఒకటి రెండు వారాలలో 15వ వ్యక్తిగా స్థానికులకు చోటు కల్పిస్తామని ఆ వ్యక్తిని మా అందరి సమక్షంలో పాలకమండలిలో చేర్చుకుంటామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ నూతన పాలకమండలి సభ్యులు భూక్య గిరిప్రసాద్, కోరం స్వర్ణలత, రామయ్య, సందుపట్ల రమ్య, సాయిబాబు, సుధాకర్, శ్రీనివాసరావు, శేఖర్ బాబు నాగేశ్వరరావు,పాపారావు ను ప్రమాణ స్వీకారం చేశారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుపై ముస్లింలు చేస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపడుతున్న ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని షాన్బాగ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డ్ సవరణ బిల్లు ముస్లింల సమాజ హక్కులను హరించే విధంగా ఉన్నదన్నారు. ఈ బిల్లు ఆస్తుల పరిరక్షణను నిర్వాహనను ప్రమాదంలోకి నెట్టివేస్తుంది అన్నారు. సవరణ బిల్లును తక్షణమే వెనక్కు తీసుకోవాలని దానికై ముస్లింలు చేపట్టే ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కమిటీ పాల్వంచ కమిటీ నాయకులు ఎస్ఏ రహ్మాన్, ఎస్ కే కాజామీయా, సయ్యద్ రషీద్, ఎండి ముర్తాజా, ఎండి మన్సూర్ అలీ, ఎస్కే గౌస్ పాషా, ఎండి గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- కలెక్టర్‌గా నేను రైతుల పక్షం..
- అన్నదాతకు నష్టం కలిగితే సహించేది లేదు
- మిల్లరు కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బంది పెట్టవద్దు..
- రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి



ముదిగొండ ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ముదిగొండ మండలంలో పర్యటించారు. మేడేపల్లి గ్రామంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనతరం బైక్ పై ప్రయాణించి ఐకేపి సమక్షంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ రిజిష్టర్లు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల వివరాలు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు పై పలుమార్లు మిల్లలకు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో, వివరాలు ఉంచాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన సరే రైతుల పంటల కొనుగోలు కాలయాపనపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తేమశాతం తక్కువ వచ్చినా తూకం వేయట్లేదని, లోడ్లు ఎత్తటం లేదని, తాలు పేరున 5 శాతం కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ 16:38 రకం ధాన్యాన్ని తీసుకోవడం లేదని ఇవి దొడ్డు రకం బియ్యం అని అంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే తాము పంట వేశామని ఇప్పుడు ఇలా అనటం ఏమిటని రైతులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. వెంటనే సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మిల్లర్లు సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని అన్నారు. సన్న వడ్ల క్రింద ధాన్యాన్ని పరిగణించకపోతే తమకు బోనస్ రాదని రైతులు తెలపగా, అన్ని విషయాలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే ఆయా మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. తేమ రాగానే ధాన్యం కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్, మండల వ్యవసాయ అధికారి వేణు, ఆర్ఐ వహీద, రైతులు, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు సంబంధిత గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ళు చేయాలి

- బండారు నరసింహారావు మధిర మార్కెట్ కమిటీ చైర్మన్

మధిర ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని తొలి త్వరితగతిన కొనుగోలు చేయాలని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు డీఎస్ఓ ను కోరారు. మంగళవారం మధిర మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మూడు మండలాల్లో రబీ ధాన్యం త్వరితగతిన కాంటాలు వేసి ట్రాన్స్ పోర్ట్ చేయించాలని కోరారు, మిల్లర్లు రబీ ధాన్యం దించుకోవడానికి విముఖత చూపించడంతో అవసరమైతే ఏదైనా ప్రైవేట్ గోడౌన్ లోనైనా దిగుమతి చేయించాలని కోరారు. ధాన్యం దింపకాలకు అనుకూలంగా ఉన్న ఇల్లందులపాడు కాటన్ మిల్ క గోడౌన్ ను డీఎస్ఓ తో కలిసి పరిశీలించారు. వీరి వెంట సివిల్ సప్లై డిటి వెంకటేశ్వర్లు,ఆర్ఐ కిరణ్ లు ఉన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కస్తూరిబా గాంధీ విద్యార్థుల ప్రభంజనం...

- విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు..

చింతకాని ప్రభాతవార్త:

మండలంలో కస్తూరిబా బాలికల కళాశాల విద్యార్థులు, ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో ప్రభంజనం సృష్టించారు. మండలంలోని అత్యధిక మార్కులు సంపాదించి ముందు వరస లో నిలిచారు. కస్తూర్బా బాలికల మొదటి ద్వితీయ సంవత్సరం ఆర్. నాగ కోటేశ్వరి 462/470 ఎంపిసి, ఎం. సాయి భాను460/470, కీర్తి 460/470, బి హారిక 437/470 బైపిసి,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కె హర్షశ్రీ 982/1000 బైపిసి ఎం కిరణమై, 975/1000. ఎం హేమలత 960/1000 బైపిసి, పి అనుష్క 950/1000 బైపిసి సుమారు 20 మంది విద్యార్థులకు పైగా అత్యధిక మార్కులు సంపాదించి చదివిన కళాశాల కు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చారు. వీరిని కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ శాంత కుమారి పలువురు అభినందించారు

## ఇందిరా డైరీ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..

చింతకాని ప్రభాతవార్త:



ఇందిరా డైరీ ద్వారా డ్వాక్రా సంఘాల మహిళలు దిన దిన అభివృద్ధి చెందాలని యాంకర్ పర్సన్ లక్ష్మణరావు తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన చింతకాని జడ్పీఎస్ఎస్ స్కూల్ ఆవరణం లో ఏర్పాటుచేసిన ఇందిరా డైరీ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా డైరీ పథకంలో డ్వాక్రా సంఘాలకు గేదెలను పంపిణీ చేసి, గేదల ద్వారా వచ్చే పాలను అమ్ముకొని వారు అభివృద్ధి చెందాలని లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మధిర నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించిందని దీనిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క దీనిపై చొరవ తీసుకొని మహిళలను అభివృద్ధి పదాలు నడిపించాలని ఈ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి మహిళ గేదెలను మేపుకొని తద్వారా వచ్చే పాలను అమ్ముకుంటూ వారు అభివృద్ధి చెందాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాంజీ ఏపీఎం శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కిలారి మనోహర్ మాజీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మజీద్ చెన్నకేశవ దేవాలయం చైర్మన్ యండవల్లి శ్రీనివాసరావు సిపిఎం మండల నాయకులు దేశ బోయిన ఉపేందర్ గద్దం కోటేశ్వరరావు సిసిలు భాస్కర్ ,అనురాధ వి వో అధ్యక్షులు సరిత, ప్రసన్న, లక్ష్మీ వి వో ఏ లు పుష్ప రిజ్వాన అరుణ మస్తానమ్మ తుమ్మల సులోచన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతకాని మండల వాసికి సివిల్స్ లో స్టేట్ 231 వ ర్యాంకు

చింతకాని ప్రభాతవార్త:



మండల పరిధిలో మత్కేపల్లి గ్రామానికి చెందిన నర్సింగ్ శెట్టి హరినాథ్ బాబు చిన్న కుమారుడు నర్సింశెట్టి చరణ్ తేజ,సివిల్స్ ఐఎఎస్ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా 231 ర్యాంక్ సాధించాడు. చరణ్ తేజ కుటుంబం తండ్రి హరినాథ్ బాబు గత 30 సంవత్సరాల క్రితం మత్కేపల్లి గ్రామం నుండి హైదరాబాదు ఉద్యోగరీత్యా వెళ్లారు ఓ ప్రైవేట్ కంపెనీలో మేనేజర్ గా చేసుకుంటూ తన ఇద్దరు కుమారులను కష్టపడి చదివించారు. పెద్ద కుమారుడు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ అమెరికాలో సెటిల్ అయ్యారని రెండో కుమార్ చరణ్ తేజ హైదరాబాదులోనే ఉంటూ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు కోచింగ్ తీసుకుని సివిల్స్ పాస్ అయ్యాడని తెలిపారు. కష్టపడి చదివి సివిల్స్ లో రాష్ట్రవ్యాప్తంగా 231వ ర్యాంకు సాధించాడని వారు తెలిపారు ఎంత గొప్ప ర్యాంకు సాధించి మండలానికి పుట్టిన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన చరణ్ తేజ కు అతని యొక్క కుటుంబ సభ్యులను గ్రామస్తులు మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

మధిర ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం 2025 పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను బుధవారం ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ, రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు హాజరవుతున్నారని తెలిపారు. మండలంలోని రైతు సంఘాల నాయకులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఈ సదస్సుకు హాజరు కాగలరని ఆయన కోరారు.

# అయోమయంలో అన్నదాతలు...!

-నిండా ముంచిన నకిలీ మొక్కజొన్న సీడ్స్..?
-వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లోపం...
-పెట్రేగిపోయిన నకిలీ సీడ్ విత్తన కంపెనీ లు..
-రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే చెప్పినా బేఖాతర్ అంటున్న విత్తన మొక్కజొన్న కంపెనీలు
-న్యాయం చేయాలని రైతన్నలు ప్రభుత్వానికి కన్నీటి వేడుకోలు

**కొణిజర్ల, ఏప్రిల్ 22, ప్రభాత వార్త:**

రైతన్నలు తమ రెక్కల కష్టంతో వ్యవసాయం చేసి పంటలు పండించి తమతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతన్నలు, నేడు వారు భూమిలో వేసే గింజలు మొదలుకొని కొట్టే మందులు దాకా ప్రతీది నకిలీమయవడమే కాక ఆ కాస్త పండించిన పంటకు ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించక పోవడంతో అప్పుల ఊబిలో పడి






చస్తూ, బ్రతుకుతూ కాలం వెళ్లదీస్తున్న దుస్థితి నెలకొన్న తరుణంలో...

కొణిజర్ల మండలంలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ కరువైన వేళ్ల, నకిలీ సీడ్ మొక్కజొన్న విత్తన కంపెనీలు స్వైర విహారం చేసి గ్రామాల్లోకి చొచ్చుకెళ్ళి రైతులకు మా కంపెనీకి ప్రభుత్వ లైసెన్స్ ఉందని, మా మొక్కజొన్న విత్తనాలు వేస్తే ఎక్కువ దిగుబడి వస్తుందని, మీకు లాభాల పంట పండుతుందని చెప్పి, ముందే అడ్వాన్స్ రూపంలో ఎకరానికి ముప్పై, నలభైవేలు ఇస్తామని నమ్మ బలికించడంతో వారి మాయ మాటలు తెలియక నమ్మిన ఆ అమాయక రైతన్నలు ఆశతో వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట వేస్తే చివరికి ఒక్కో ఎకరానికి పది క్వింటాలు కూడా దిగుబడి రాక అయోమయంలో పడి ఇదేంటని ఆ నకిలీ విత్తన మొక్కజొన్న కేటుగాళ్ళను ప్రశ్నిస్తే, మాకేం సంబంధం లేదు లోపం మీదేనని చెప్పి పరారైన దుస్థితి వైరా నియోజకవర్గంలో గల ఆయా మండలాలతో పాటు అధికంగా నష్టపోయిన కొణిజర్ల మండల రైతుల మనో వేదనపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.. వివరాల్లోకి వెళ్తే వర్షాకాలం అనంతరం అక్టోబర్ నుండి డిసెంబర్ నెలల్లో మొక్కజొన్న పంటకు అనుకూల వాతావరణం కావడంతో రైతన్నలు ఆ సీజన్లో వైరా నియోజకవర్గ పరిధిలో వేల ఎకరాల్లో మొక్కజొన్న వేయడమే కాకుండా, కొణిజర్ల మండలంలో అధికంగా 18000 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేయగా అందులో 7500 ఎకరాల్లో సీడ్ మొక్కజొన్న వేసినారు. .ఇట్టి మొక్కజొన్న ఆయా నేల స్వభావాన్ని బట్టి ఏ రకం మొక్కజొన్న విత్త నాలు అనుకూలమో ఆయా మండలాల్లో ఉన్న వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ, సూచనలు, సలహాలతో రైతులను ముందుకు నడిపించడంతో పాటు, నకిలీ విత్తన కంపెనీలపై జాగ్రత్తలు తెలపడమే కాకుండా వాటిని గ్రామాల్లో రైతుల దాకా చారకుండా అధిలోనే కట్టడి చేయాల్సిన తక్షణ భాధ్యత సంబంధిత వ్యవసాయ అధికారులపై ఉన్నా, అట్టి పర్యవేక్షణ కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమై, నకిలీ విత్తన కంపెనీలను నిలిపు చేయకపోవడంతో.. అదే అదునుగా చేసుకున్న నకిలీ సీడ్ మొక్కజొన్న విత్తన కంపెనీలు ఎక్కడికి కక్కడ గ్రామాల్లోకి ఎగబాకి రైతులకు మా మొక్కజొన్న వేస్తే అధిక దిగుబడులు వస్తాయి , దాంతోపాటు ముందే పెట్టుబడికి ఇబ్బంది పడకుండా ఎకరానికి 30 నుంచి 40 వేల వరకు మీ అకౌంట్లల్లో అడ్వాన్స్ గా చెల్లిస్తామని, పంట నష్టం వస్తే రైతు నష్టపోకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ రూపంలో వారికి బాండ్లు ఇస్తామని మాయ మాటలతో రైతులను నమ్మించి వారితో విత్తనాలు నాటించి రంగంలోకి దింపి ఆ పంట సరిగా దిగుబడి వచ్చిందా సరే లేదంటే మా కంపెనీకి ఎటువంటి సంబంధం లేదని చేతులెత్తేయడమే కాక చివరికి ఫోను స్విచ్ ఆఫ్ చేస్తూ,అడ్రెస్ కూడా తెలుపక,రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తూ కంటికి కనిపించకుండా పరారైన దుస్థితి నేడుండగా, తీరా చూస్తే ఆయా కంపెనీల మొక్కజొన్నలు ఒక్క ఎకరానికి కనీసం 10 కింటాలు పైన దిగుబడి రాకపోవడంతో కుదేలైన రైతన్నలు, మండల పరిధిలో చిన్నమునగాల, కాచారం, గుబ్బగుర్తి, అంజనాపురం, తీగల బంజర, సాలె బంజర, మేకాల కుంట, ఎల్లన్ నగర్, తదితర గ్రామాల్లో రైతులు వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టపోయి ఆదుకోవాలని ఆ నకిలీ మొక్కజొన్న విత్తన కేటుగాళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ప్రయోజన శూన్యం కావడంతో, ఓ పక్క అప్పుల ఊబి, మరోపక్క కుదుపు నిండి పూట గడిచేదెట్లాని ఆవేదన చెందుతూ, మరోపక్క ఆదుకోవాలని ఇట్టి సమస్యను సంబంధిత అధికారులను, స్థానిక ఎమ్మెల్యేకు విన్న వించుకున్నా కూడా సమస్య పరిష్కారం కాకడ పోవడమే కాక అట్టి నకిలీ విత్తన మొక్కజొన్న కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడం కొసమెరుపు. కాగా కొన్ని నకిలీ సీడ్ మొక్కజొన్న కంపెనీలు రైతులకు ఇచ్చిన మొక్కజొన్న ప్యాకెట్లపై ఎటువంటి కంపెనీ పేరు



గాని లేబుల్ గాని లేకపోవడం గమనార్హం. ఇట్టి తంతు అంతా ఆయా గ్రామాల్లో ఒకరిద్దరికి మాటకారులకి ముందే డబ్బులు ఇచ్చి వారి ద్వారా మిగతా రైతులను మోసపుచ్చిన విత్తన కంపెనీల చేతి వాటంతో రైతులను బలి పశువుల్ని చేశారంటు.. మరో కోణంలో రైతులు అసలు ఆదిలోనే సంబంధిత వ్యవసాయ అధికారులు సీడ్ మొక్కజొన్న విత్తన కంపెనీలు, ఏవేవి ప్రభుత్వం ఆమోదం ఉన్నవి, ఏవి నకిలీ వని పటిష్టమైన పర్యవేక్షణ చర్యలు చేపట్టిన్నట్లయితే ఆయా మొక్కజొన్న విత్తన కంపెనీల విత్తనాలు గ్రామాల్లోని రైతులకు చేరేవి కాదని వాపోతూ, వ్యవసాయ అధికారులు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమై నకిలీ విత్తన కంపెనీలపై ఉక్కు పాదం మోపకపోవడం వల్లే నేడు నకిలీ సీడ్ విత్తన మొక్కజొన్న కేటుగాళ్ల బారిన పడి పూర్తి స్థాయిలో నష్ట పోయమని, అసలు రైతులు ఏ ఏ కంపెనీల మొక్కజొన్న వేశారు, ఆయా రైతుల వద్దకు వెళ్లి డేటా తీసుకొని ఆ రైతుల వేసిన మొక్కుతున్న కంపెనీలు ప్రభుత్వ ఆమోదం ఉన్నాయా, లేక నకిలీ మొక్కజొన్న విత్తనాలు వేశారా అనే పర్యవేక్షణ లేకపోవడం వల్లనే నేడు జరగరాని నష్టాన్ని చవిచూడడం జరిగిందని రైతులు మొరపెడుతూ ఆవేదన చెందుతున్న తీరు శోచనీయం. కాగా ఇట్టి రైతుల పంట నష్ట సమస్యపై స్థానిక వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవ తీసుకొని విత్తన కంపెనీల డీలర్లతో నష్టపోయిన సీడ్ మొక్కజొన్న రైతులందరినీ ఆదుకోవాలని మందలించి మాట్లాడినా, కూడా ఆ నకిలీ సీడ్ మొక్కజొన్న విత్తన కంపెనీలు బేఖాతరు చేయడంతో సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ఇట్టి సమస్యపై ప్రభుత్వం,సంబంధిత అధికారులు స్పందించి నకిలీ మొక్కజొన్న విత్తనాల కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకొని నష్టపోయిన ప్రతి ఒక్క మొక్కజొన్న రైతును ఆదుకోవాలని రైతుల కోరుతున్నారు.ఇట్టి విషయమై సంబందిత కొణిజర్ల వ్యవసాయ అధికారి బాలాజీ ని వివరణ కోరగా సీడ్ మొక్కజొన్న వేసి సరైన దిగుబడి రాక రైతులు నష్ట పోయమనే సమాచారం నా దృష్టికి రాలేదని, ఏమైనా సమస్యలు ఉంటే రైతులు, విత్తన కంపెనీలు మాట్లాడుకొని డబ్బులు వ్యవహారం వాయిదా పద్ధతిలో చూసుకుంటున్నారని తెలిపారు.

# పోలీస్ బందోబస్తుతో పెద్దమ్మ గుడి పాలక మండలి ప్రమాణస్వీకారం..

స్థానికులకు అవకాశం కల్పించ లేదని గ్రామస్థుల ఆందోళన..
- పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నం...
- పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలింపు..
- సీఎంను కలవనున్న కాంగ్రెస్ నాయకులు

**పాల్వంచ, ఏప్రిల్ 22 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాధపురం లో వెలసిఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం పెద్దమ్మ గుడి ఆలయ కమిటీలో స్థానికులకు అవకాశం కల్పించలేదని మంగళవారం జరుగుతున్న ప్రమాణస్వీకారోత్సవాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు.



పాల్వంచ డిఎస్పీ సతీష్, సిఐ సతీష్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్సై సురేష్ బారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. అయినప్పటికీ స్థానిక గ్రామస్థులు, మహిళలు వందల సంఖ్యలో ఆలయ ప్రాంగణానికి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. కొంత మంది యువకులు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి కూడా ప్రయత్నించారు. పోలీసులు చాకచక్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరసన కారులను అడ్డుకొని స్టేషన్ కు తరలించారు. అనంతరం బారీ బందోబస్తు నడుమ పాలకవర్గం తో ప్రమాణస్వీకారోత్సవం పూర్తి చేశారు. ఆలయ ఛైర్మన్ గా బాలినేని నాగేశ్వరరావు ధర్మకర్తలుగా భూక్యా గిరి ప్రసాద్, కోరం స్వర్ణలత, రామయ్య, రమ్య, నాగేశ్వరరావు, కార్తీక్, పాపారావు, శేఖర్బాబు, సుధాకర్, సాంబబాబు, శ్రీనివాసరావు లు ఎట్టకేలకు ప్రమాణ స్వీకారం చేసారు.



**– ఇతరులకు అగ్రతాంబూలం ఇవ్వడంపై స్థానికుల ఆగ్రహం**

పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి తామంతా కృషి చేస్తుంటే అసలు స్థానికులే కానివారికి పాలకమండలిలో అవకాశం కల్పించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దమ్మతల్లి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం గందరగోళంగా తయారైంది. స్థానికులు అంతా అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పార్టీని నమ్ముకొని పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు పాటుపడిన తమను కాదని ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని ఆలయ కమిటీలు అవకాశం కల్పించడానికి వారంతా అడ్డుకున్నారు. గుడిముందే ఓ యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు స్థానికులకు మధ్య పరస్పర వాగ్వాదం, తోపులాట జరిగింది. ప్రమాణ స్వీకారానికి అడ్డుకున్న మహిళలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



**– సీఎంను కలవనున్న కాంగ్రెస్ నాయకులు**

ఇన్ని రోజులుగా గుట్టుగా ఉన్న కాంగ్రెస్ పార్టీలోని వర్గపోరు ఇప్పుడు బట్టయలైంది. ఇరువురు మంత్రులకు చెందిన వర్గాల వారు రచ్చరచ్చ చేశారు. స్థానికులకు అవకాశం ఇవ్వాలని అందరూ గొడవ చేయడంతో అసలు విషయం బయటకు వచ్చింది. అయితే స్థానికంగా ఉండి పార్టీ పటిష్టత కోసం పాటుపడిన వారికి అవకాశం కల్పించాలని, తమను కాదని ఇతర పార్టీల నుంచి వచ్చి పార్టీలో చేరిన వారికి అగ్ర తాంబూలం ఇవ్వడం ఏంటని పలువురు ప్రశ్నించారు. అయితే ఈ విషయమై త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విన్నవిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# నిరుపేద విద్యార్థినికి లాప్‌ట్యాప్ బహూకరించిన ఐటిడిఏ పీవో

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ప్రతి విద్యార్థిని ఏకాగ్రత కోల్పోకుండా తోటి స్నేహితులను మంచివారితో స్నేహం చేసుకొని చదువు పట్ల మక్కువ చూపించి తాను అనుకున్నది సాధించేవరకు ప్రయత్నం చేస్తూనే ఉండి భవిష్యత్తులో పై చదువులు చదివి జీవితాన్ని సార్ధకత చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. బి. రాహుల్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్ లో అశ్వరావుపేట మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన వాసం గాయత్రి భద్రాచలంలోని (టి టి డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కళాశాల) లో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివి, బీటెక్ గేట్ ఎంట్రెన్స్ రాసి 32 మార్కులతో ఉత్తీర్ణత పొంది, 8300 ర్యాంకు రావడంతో బీటెక్ (ఏఎల్ అండ్ ఎంఎల్) సీట్ రావడం జరిగిందని, ప్రస్తుతం ఆ విద్యార్థిని గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ హైదరాబాదు నందు ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాదని, ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి రూ.54,500లు విలువగల ల్యాప్టాప్ ను అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి



పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన ఆమెకు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు తల్లి లలిత సమక్షంలో ల్యాప్టాప్ ను అందించి, ఈ విద్యార్థినీ పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సాయం అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. అత్యుత్తమ ర్యాంకుతో హైదరాబాద్ లో సీటు రావడానికి కృషిచేసిన తల్లిదండ్రులకు, కళాశాల ప్రిన్సిపాల్ లకు, అధ్యాపకులకు, మరియు విద్యార్థినికి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, విద్యార్థిని తల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

# 7వ జాతీయ అథ్లెటిక్స్‌లో కవి ప్రసాద్‌కు గోల్డ్ మెడల్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా పని చేస్తున్న కవి ప్రసాద్‌కు 7వ జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌లో బంగారు పథకం సాధించారు. ఈ సందర్భంగా భద్రాచలం వాసులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో కవి ప్రసాద్ వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని బంగారు పతకాలను సాధించారు. ఒక పక్క ఉద్యోగాన్ని కొనసాగిస్తూ ఇలా 7వ జాతీయ అథ్లెటిక్స్‌లో కవి ప్రసాద్ గోల్డ్ మెడలు సాధించడం చాలా గొప్ప విషయమని పలువురు పోలీసు అధికారులు అభివర్ణించారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీచైతన్య ప్రభంజనం

**విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య**



ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఇంటర్ ఫలితాలలో శ్రీచైతన్య అన్ని విభాగాలలో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ శ్రేణి మార్కులతో రికార్డ్ స్థాయిలో ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేశారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో 994/1000 స్టేట్ ఫస్ట్ మార్కులతోను ముగ్గురు విద్యార్థులు , జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా 7గురు విద్యార్థులు 468/470 స్టేట్ టాప్ మార్కులు సాధించారు. అదేవిధంగా సీనియర్ బైపిసి విభాగంలో 992/1000 మార్కులతో ఇద్దరు విద్యార్థులు అదేవిధంగా జూనియర్ బైపిసి విభాగంలో విద్యార్థులు 438/440 మార్కులను సాధించి అత్యుత్తమ మార్కుల వరదను సృష్టించారు, దీనితో పాటుగా ఆర్ట్స్ విభాగంలో జూనియర్ ఎంపీసీ విభాగంలో 492,491 మార్కులతోను, జూనియర్ సిఇసి విభాగంలో 488/500 మార్కులతో, సీనియర్ హెచ్ ఇ సి విభాగంలో 980/1000 మార్కులును సాధించి రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ దశలో విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా సరైన ప్రణాళిక ఏర్పరచి, జాతీయస్థాయిలో బెస్ట్ అనదగ్గ లెక్చరర్స్ శిక్షణ ఇవ్వడం వల్ల తమ విద్యార్థులు ప్రతి సంవత్సరం ఇటు ఇంటర్ ఫలితాల్లో స్టేట్ మార్కులతో అటు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీపరీక్షలలో ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులు సునాయసంగా సాధిస్తూ తెలంగాణ ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ బి. సాయిగీతిక, డి.జి.యమ్ సి. హెచ్. చేతన్ మాథుర్, ఎగ్జిక్యూటివ్ డీన్ ఎన్.ఆర్.యస్.డి వర్మ, డీన్ జె.కృష్ణ, ఎ.జి.యం.లు సి.హెచ్. బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్స్ అధ్యాపక బృందం అభినందనలు తెలియజేసారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్**



## ఇంటర్ ఫలితాల్లో రెజోనెన్స్ ప్రభంజనం

**రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్స్ నాగేంద్రకుమార్ శ్రీధర్‌రావు**

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు నిలిచారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు ఆర్.వి. నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ ఫలితాలు వెల్లడి అయిన సందర్భంగా తమ కళాశాల విద్యార్థులు సాధించిన ర్యాంకుల పట్ల వారు మాట్లాడుతూ, ఇంతటి ఘనవిజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్మెంట్ ఈ విజయానికి కారణమని అన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం యం.పి.సి. విభాగంలో డి. హారిక 466/470, 466, 466, 466, 466, 465 యం.పి.సి లో 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 406 మంది పైగా ఉండటం విశేషం ఇంటర్ ప్రథమ సంవత్సరం బై.పి.సి. విభాగంలో కె. హారిక 436,, జి.నిస్సి డేనీల 434, కె. అదితి434 మార్కుల కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 31 మంది.ఇంటర్ ద్వితీయ సంవత్సరం యం.పి.సి. విభాగంలో విద్యార్థులు సాధించిన మార్కులు బి.నిహా992/1000, 992, 991, 991, 990, 2 సాయి కీర్తన్ 990, వీరితో పాటు 950 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 169 మంది పైగా సాధించాలని తెలిపారు.ఇంతటి మంచి ఫలితాలు సాధించడానికి చక్కటి ప్రణాళికబద్ధమైన బోధన వలన మాత్రమే ఇది సాధ్యమైందని, ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ వి. సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి అధ్యాపకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి మీది కాదు

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీ నాయకులను గాని మంత్రుల ను గాని విమర్శించే అర్హత లేదని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఖమ్మం నగర మేయర్ పి నీరజ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.కల్వకుంట్ల కవిత రాజ్యాంగ ఇతర శక్తిగా టిఆర్ఎస్ పాలనలో పని చేశారని అనేక అవినీతి ఆరోపణలు ఆమెపై ఉన్నాయని వారు పేర్కొన్నారు. పదేళ్లపాటు తెలంగాణ ప్రజలలో మోసపూరిత పాలన సాగించారని వారు , ఆరోపించారు. కవిత ఖమ్మం విచ్చేసి ఖమ్మం అభివృద్ధి పై ఖమ్మం మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వెంటనే వాటిని విరమించుకోవాలని ,లేని పక్షాన మహిళా కాంగ్రెస్ దీటుగా స్పందిస్తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ అధ్యక్షురాలు సుగుణ, 24వ డివిజన్ అధ్యక్షురాలు భార్గవి ,39వ డివిజన్ అధ్యక్షురాలు చంద్రిక ,మహిళా కాంగ్రెస్ నాయకులు రాయల కృష్ణవేణి, గుంటి భవాని పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విజయ కేతనం

**కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ల హర్షం**

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 22, ప్రభాతవార్త: ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను కె .హాసిని 994, ఎ.ప్రియంబిక 993, సాయిసంజన 993, స్ఫూర్తి 993, చందాన 991, సంతోష్‌రెడ్డి 991 మార్కులు సాధించారు.బైపిసి విభాగంలో 1000 మార్కులకుగాను బి .జ్యోత్స్న 994, కె .నవ్యశ్రీ 988 మార్కులు సాధించారు. జూనియన్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470మార్కులకుగాను భువనకృతి 468, పవిత్ర 468, హర్షిత్ 467, వెంకటేశ్వర్లు 467 ,సాయిసాత్విక 467, రాజలక్ష్మి ౖ467, లక్ష్మి ౖ 467, భరత్ కుమార్ 467, భానురమ్య 467, చందాన 467, హర్షవర్ధన్ 467 మార్కులు సాధించారు.సమిష్టకృషితో నేరాష్ట్రస్థాయి మార్కులు కార్పొరేట్ స్థాయి ధీటుగా ఇంటర్ పరిక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి అత్యధిక మార్కులు రావడానికి కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తలిదండ్రులు అధ్యాపకులు సమిష్ట కృషితోనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ హర్షం వ్యక్తం చేశారు.ల కళాశాల డైరెక్టర్లు మార్చవరపు కోటేశ్వర రావు , యార్లగడ్డ వెంకటేశ్వర రావు (వై.వి) , ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య , అకాడమిక్ డీన్ ఎల్లూరి వంశీ కృష్ణ ఎ ఓ నిరంజన్ కుమార్ , అధ్యాపక బృందం విద్యార్థులకి అభినందనలు తెలియజేదారు .

## ఇంటర్ పరీక్షా ఫలితాల్లో హార్వెస్ట్ విజయ దుందుభి



**హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్**

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 22, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మంగళ వారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల లో తమ విద్యార్థినీ విద్యార్థులు అగ్రశ్రేణి ఫలితాలు సాధించినట్లు ఖిహార్వెస్ట్‌ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ తెలిపారు. ఇంటర్ ప్రథమ ఫలితాల్లో ఎం.పి.సి గ్రూపు నుండి ఎ.శ్రీకర 467, ఎ.యామిని 466, జి. ప్రణతి 466, ఎం. సిరి శాన్వి 466, కె.రుచిత 466, జి. కౌసల్య 465, జి. పూజిత 465, జి. నమిత్ 464, ఒ. అభిరామ చరణ్ 464 మార్కులు సాధించినట్లు వారు వివరించారు. మొదటి సం. ఎం.పి.సి గ్రూపులో గణితం 10 లో 19 మంది, గణితం 1బిలో 38 మంది, భౌతిక శాస్త్రంలో 40 మంది, రసాయన శాస్త్రంలో 16 మంది వందశాతం మార్కులు సాధించినట్లు వారు తెలిపారు.అదేవిధంగా తమ ద్వితీయ సంవత్సర విదార్థులు ఎం.పి.సి గ్రూపు నుండి సి.హెచ్. నిఖిత్, సి.హెచ్. నివేదిత, పి.హరిణి 990 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. పి.వెంకటకౌషిక్ 985, సి.హెచ్. జీవన తేజశ్రీ 984, కె. భువన్ 984, ఎన్. జాహ్నవి రెడ్డి 981, ఎ.ప్రవిష్ట చౌదరి 980 మార్కులతో ఎం.పి.సి గ్రూపు నుండి అత్యున్నత మార్కులు సాధించి నట్లు వారు వివరించారు. ద్వితీయ సం.లో తమ విద్యార్థినీ, విద్యార్థులు గణితం 2ఎ లో30 మంది, గణితం 2బి లో 10 మంది, వందశాతం మార్కులు, భౌతిక శాస్త్రంలో 25 మంది వందశాతం మార్కులు, రసాయన శాస్త్రంలో 12 మంది వందశాతం మార్కులు సాధించా రన్నారు. మంగళవారం కళాశాల ఆవరణ లో ఖిహార్వెస్ట్‌ఖి గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ గారు, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థులను అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో న్యూ విజన్ విజయ దుందుభి

**విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ హర్షం**



ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 22, ప్రభాత వార్త: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో న్యూ విజన్ జూనియర్ కళాశాల మరోసారి విజయ దుందుభిని మ్రోగించి, రాష్ట్రస్థాయి టాప్ మార్కులు సాధించి ఐ.ఐ.టి, మెయిన్స్, అడ్వాన్స్, నీట్ వంటి జాతీయ పోటీ పరీక్షలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇంటర్మీడియట్ ఫలితాలలో కూడా తమ ఆధిపత్యాన్ని సాధించిందని న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.జూనియర్ ఎమ్.పి.సి. విభాగం నుండి 500 మంది విద్యార్థులు గాను 470 మార్కులకు 468 మార్కులు కె. నేహా శ్రీ ఎస్. సిరిసంజన 467, డి. శ్రీ జయదీప్ కుమార్ 467, సి.హెచ్. ఆదిత్య శ్రీవాత్సవ 467, కె. రూపిక 467, జి. రిషిక్ తేజ 467, బి. శ్రీకరణ్ 467, ఎమ్.డి. అస్మా హంజా 467, టి. మన్విత తేజు 467, ఆర్. సిరి చందన 467, ఎమ్. గీతిక శ్రీ 467 మరియు బై.పి.సి. విభాగం నుండి 75మంది విద్యార్థులు గాను 440 మార్కులకు ఎమ్.డి. ఇనాస్ 436, టి. గోమతి 435, కె. గుణశేషు 434, బి. శశాంక్ 434 సాధించారని అదేవిధంగా సీనియర్ ఎమ్.పి.సి. విభాగం నుండి 500 మంది విద్యార్థులు గాను 1000 మార్కులకు 993 జి. లలనిక చౌదరి, జి. రిషిత 993, సి.హెచ్. నిషిత 993, ఈ. వేద సంహిత 993 మరియు బై.పి.సి. విభాగం నుండి 76 మంది విద్యార్థులు గాను ఆర్. రూపశ్రీ 993, ఆర్. శీతల్ 992, పి. సంహిత 991 మార్కులు సాధించారని తెలిపారు.రాష్ట్రస్థాయి మొదటి 10 టాప్ మార్కుల్లో జూనియర్ ఎమ్.పి.సి. విభాగం నుండి 63 మంది విద్యార్థులు, జూనియర్ బై.పి.సి. విభాగం నుండి 16 మంది విద్యార్థులు, సీనియర్ ఎమ్.పి.సి. విభాగం నుండి 49 మంది విద్యార్థులు, సీనియర్ బై.పి.సి. విభాగం నుండి 20 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పరిమిత సంఖ్య గల విద్యార్థులతో సాధించిన ఘన విజయం ఇది అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తిక్, డైరెక్టర్ గోపీచంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, శ్రీనివాసరావు అధ్యాపక బృందం పాల్గొనిఅభినందించారు.

# ప్రకృతితోనే మానవ మనుగడ

- ఎమ్మెల్యే జారే

అన్నపురెడ్డిపల్లి/ (చంద్రుగొండ) ప్రభాతవార్త:



మానవ మనుగడకు నేచర్ ఎంతో ముఖ్యమైనది అని అలాంటి దానిని పరిరక్షించుకోకపోతే భౌషత్ ఉండదని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డిగూడెం,గుంపెన పంచాయతీలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ గుంపెన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల కోసం నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ధరిత్రి దినోత్సవ సందర్భంగా విద్యార్థులు చేసే ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనభూమి మన బాధ్యత అని భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు.పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ సంచులను వాడకుండా గుడ్డ సంచులను మాత్రమే వాడాలన్నారు. మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ జనప నారతో తయారుచేసిన సంచులను ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,నాయకులు పర్సా వెంకటేశ్వరావు,వేముల రమణ, పోట్రు వెంకటేశ్వరరావు,కట్ట శివ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు కోసం నిరుపేదలు నిరసన

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో మంగళవారం ఎస్సీ కాలనీకి చెందిన కొంతమంది నిరుపేదలు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తమ పేర్లు రాలేదని గ్రామంలో నిరసన తెలిపారు. ఎన్నో ఏళ్లగా మీము పూరి గుడిసెల్లోనే ఉంటున్నామని. ఇదే విషయం అధికారులు స్వయంగా పరిశీలించి ఫోటోలు తీసుకుని తమ పేర్లను జాబితాలో చేర్చారని. కానీ నేడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు విడుదల చేసిన జాబితాలో తమ పేర్లు ను తొలగించడం అన్యాయం అన్నారు . గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిన వారికి మళ్లీ ఈ జాబితాలో పేర్లు వచ్చాయని. అవి ఎలా వస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మరియు అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని వారు కోరినారు . ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ... ఎమ్మెల్యే గెలుపొందిన తర్వాత ఎమ్మెల్యే స్వయంగా తన ఇంటికి వచ్చి నా కూతురు కల్యాణ లక్ష్మి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. అదే సమయంలో నా ఇంటి పరిస్థితిని చూసి ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ఇల్లు నీకే ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నేడు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తన పేరు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేసింది ఎమ్మెల్యే సారు మీరే నాకు న్యాయం చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరింది. నిరసన తెలిపిన వారిలో సంగుర్తి శారద, సంగుర్తి రమేష్, కాంపాటి శ్రీకాంత్,



రాయల నరేష్, దుర్గ, రాజమ్మ, పద్దం జయ, కాంపాటి మోనిక, చెంగల మరియమ్మ, కాంపాటి సుశీల, కొమిజర్ల విజయలక్ష్మి, కాంపాటి కవిత, నాగమణి, ప్రవీణ్, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణి హెల్త్ క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్22 :




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి, వైద్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరాయిగూడెం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో డాక్టర్ ఇన్నయ్య ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధరిత్రి దినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్టు కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం కొండాపురం సీఎస్పీ రైల్వే సైడింగ్ ఆవరణలో ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీవైసీఎంవో మేరీకుమారి, డాక్టర్ బి.శేషగిరిరావు, డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్ ఇన్నయ్య, డాక్టర్ రమణయ్య, పాత్రుడు, నవీన్‌కుమార్, రవివర్మ, నాసర్‌పాష, మంగీలాల్, శివరామకృష్ణ, గురుమూర్తి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్22 :



మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని బ్యాంకుశాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించినట్లు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు తెలిపారు. రాజీవ్ యువవికాసం పథకానికి ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై సమీక్ష నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకత, న్యాయబద్ధత పాటించాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించినట్లు, అర్హులైన ప్రతి అభ్యర్థికి సముచిత న్యాయం చేయడమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు.




# శ్రీవిద్య-కృష్ణవేణి ప్రభంజనం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 22 :



మణుగూరు పట్టణంలోని శ్రీవిద్య-కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించారు. మొదటిసంవత్సరం ఎంపీసీ గ్రూపులో వి.లక్ష్మీ శ్రీ దివ్య 470మార్కులకు గాను 466 మార్కులు, జె. హసిని 466మార్కులు, సీహెచ్.ధరహసిని 465 మార్కులు సాధించారు. బైపీసీ గ్రూపు నందు టి.దేవిశ్రీ 440మార్కులకు గాను 436, జి. పల్లవి 433, సీఈసీ గ్రూపులో జి. లిఖిత 500మార్కులకు 484 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపు ఆర్. త్రిశాంత్ 989 మార్కులు, కె. అభినాష్ 982, బైపీసీ గ్రూపులో ఎస్డీ తహసీన్ 983 మార్కులు సాధించగా.. మరో 18మంది విద్యార్థులు 900లకు పైగా మార్కులు సాధించినట్లు, ప్రథమ సంవత్సరంలో 36మంది 400లకుపైగా మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ మల్లి సారంగపాణి, ప్రిన్సిపాల్ పెద్ది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ నిరసన

-అన్ని గనులు, డిపార్టుమెంట్ల అధికారులకు వినతి పత్రాలు

- మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్22 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మంగళవారం బొగ్గ గనుల వేలం, ప్రైవేటీకరణను నిరసిస్తూ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఏరియా బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో అన్నిగనులు, డిపార్టుమెంట్‌లలో వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 25న జీఎం ఆఫీసు ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణే టీబీజీకేఎస్ ధ్యేయం అన్నారు. బొగ్గు గనుల వేలం, ప్రైవేటీకరణను నిరసిస్తూ ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారి పవన్‌కుమార్, ముఖేష్‌కుమార్,మునిగల నాగేశ్వరరావు, మురళీకృష్ణ, సేవా, ముక్కా సుధాకర్, ఇమ్రాన్, ప్రసాద్,నరేష్, వినయ్‌కుమార్, బి. శ్రీనివాస్, జనార్ధన్, కళ్యాణ్‌కుమార్, మనోహార్, జ్యోతి, రేవన్,రామకృష్ణ, పూర్ణచందర్‌రావు, శంకరయ్య, వినోద్, రాజేష్, రమేష్,శివ, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- గుండాల నుండి శెట్టిపల్లి మీదుగా ఆర్టీసీ బస్ ట్రయల్ రన్

గుండాల ఏప్రిల్ 22 ప్రభాతవార్త:





ప్రజా పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ప్రజలకు అందుతాయని ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. లింగగూడెం గ్రామపంచాయతీలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికై శంకుస్థాపన చేశారు. అనంతరం నూతనంగా సిసి రోడ్ల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. ధీమల గూడెంలో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసి సారయ్య అనే లబ్ధిదారుడి ఇంట్లో రేషన్ షాప్ ద్వారా ఇచ్చిన సన్నబియ్యం భోజనం చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పేద ప్రజలకు అందరికీ ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరి వచ్చాయన్నారు. విడతల వారీగా అందరికీ మంజూరు చేస్తామని ఎవరు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. పునాది నుంచి ఇల్లు నాణ్యతతో నిర్మించుకోవాలని సూచించారు. విడతలవారీగా లబ్ధిదారులకు తమ అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, సౌకర్యంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 2 లక్షల రుణమాఫీ, సబ్సిడీపై గ్యాస్, రైతు భరోసా కింద 12,000 అందించడం జరుగుతుందన్నారు. మండలంలో కోటికి పైగా నిధులు తీసుకువచ్చి సిసి రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మిగిలిపోయిన గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మండలాధికారులు సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయో లేదో తెలుసుకొని అందరి వారి నుండి దరఖాస్తులు తీసుకొని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఏ ఒక్క పథకం నిరుపేద ప్రజలకు అందకపోయినా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని తెలిపారు. గుండాల నుండి శెట్టిపల్లి మీదుగా ఇల్లందు వరకు ఆర్టీసీ బస్సులో ఎమ్మెల్యే మండల అధికారులతో పాటు పార్టీ కార్యకర్తలతో ప్రయాణం చేశారు. ఇప్పటివరకు శెట్టిపల్లి, శంభుని గూడెం పరిసర గ్రామపంచాయతీల పరిధిలో గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ ప్రాంతానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేందుకు నేడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో కలిసి ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ పర్యటనలో తాసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో సత్యనారాయణ మిషన్ భగీరథ డిఈ పద్మావతి ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి సిఐ రవీందర్ ఎస్సై రాజమౌళి కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు ముఖ్యమాచారి ముత్తయ్య ఖదీర్ అశోక్ కిరణ్ వాజిద్ రాజేష్ చాట్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కామ్రేడ్ లెనిన్‌కు విప్లవ జోహార్లు: ప్రజాపంథా

గుండాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ 15వ జయంతి, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాచర్ల సత్యన్న మాట్లాడుతూ రష్యన్ బోల్సివిక్ నిర్మాతగా, అక్టోబర్ విప్లవ సారథిగా, కమ్యూనిస్టు విప్లవోద్యమానికి సైద్ధాంతిక భూమిక జోడించిన విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ది వేరోచిత చరిత్ర అన్నారు ఈ చరిత్రకు వారసత్వం విప్లవోద్యమాన్ని అన్నారు. భారతదేశంలో 1925లో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందన్నారు. సిపిఐ, సిపిఎం పార్టీల పార్లమెంటరీ అంతా పైన పాలకవర్గాలతో కలిసిన మితవాద ఆచరణ పైన తిరుగుబాటుగా విప్లవకారులు 1969 ఏప్రిల్ 22న సీపీఐ (ఎం.ఎల్) ఏర్పాటును ప్రకటించారన్నారు. 1969 ఏప్రిల్ 22న రివిజనిజం మీద పార్లమెంటరీ పంథాకు వ్యతిరేకంగా విప్లవకారులు ఒక పార్టీగా సిపిఐ (ఎం.ఎల్) ను ఏర్పాటు చేసుకున్న రోజన్నారు. ఐతే ఈ విప్లవోద్యమం మితవాదం, అతివాదంకు గురైందన్నారు. వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ విలువైన త్యాగపూరిత పోరాట వారసత్వాన్ని స్వీకరిద్దామని అన్నారు. ప్రజాపంథా లో విప్లవోద్యమ నిర్మాణం చేయడమే అమరులకు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ మాస్ లైన్ మండల నాయకులు తెల్లం రాజు, సనప కుమార్, దుగ్గి రాంబాబు, ఈసం కృష్ణ, పూనం మంగయ్య, కుంజ నరేష్, సనప కిషన్ధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో సిపిఐఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం

ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త:



రష్యా విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ జయంతి,సిపిఐఎం ఎల్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఇల్లెందులో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం ముందు సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ తుపాకుల నాగేశ్వరరావు, సత్యనారాయణపురంలో పార్టీ పట్టణ నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న జెండా ఆవిష్కరణలు చేశారు.పార్టీ పట్టణ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి పార్టీ పట్టణ నాయకులు కొండపల్లి శ్రీనివాస్,రాసాల లింగం,బొగ్గారపు రాజు,గూళ్ళ సదయ్య,రావూరి ఉపేందర్ రావు, టి.లాలు, డి.మోహన్ రావు, రామిశెట్టి నరసింహారావు, కొప్పుల శ్రీనివాస్, మండల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సతీష్ ఖండేల్వాల్‌కు ప్రశంస పత్రం..

ఇల్లందు టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ మాస్టర్ శిక్షణ పూర్తి చేసుకున్న పట్టణానికి చెందిన డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ కు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు కొత్తగూడెంలోని గాయత్రి పరివార్ కార్యాలయంలో ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక శిక్షణ, సేవ చేసే భావము, ఉన్నత విద్య కొరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటాచారి, స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా అధికారులు ఎం. శ్రీనివాస్, భారత్ మాత, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

# లెనిన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను రూపొందించాలి

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు రష్యా విప్లవ సాధకుడు కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో కార్మిక,ప్రజా ఉద్యమాలను నిర్మించేందుకు కార్మిక వర్గం, ప్రజలు ముందుకు సాగాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చండ్ర అరుణ పిలుపునిచ్చారు. మంగళవారం లెనిన్ 155 వ జయంతి సందర్భంగా చండ్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రష్యాలో జార్ ప్రభుత్వాన్ని కూల్చి, కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. లెనిన్ తన జీవితకాలంలో 10 సంవత్సరాలపాటు ప్రవాసంలో ఉండి విప్లవం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన నిరంతరం రష్యాలో విప్లవ విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించాడని, లెనిన్ ఎన్నో గొప్ప రచనలను చేశాడని, లెనిన్ 1916 లో రచించిన సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ పుస్తకం ఎంతో విలువైనదని, నేటి కాలంలో లెనిన్ రచించిన రచనలు ఆయన అనుసరించిన మార్గము భారత దేశంలో కార్మిక వర్గం తప్పనిసరిగా అనుసరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రష్యా లో విప్లవం విజయవంతం తో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో వెనుకబడిన దేశాలు విప్లవం విజయవంతం కోసం కృషి చేశాయని అన్నారు. భారతదేశంలో విప్లవ విజయవంతం కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ లెనిన్ బాటలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి, పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ మాట్లాడి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, పార్టీ పట్టణ నాయకులు, పిల్లి మల్లేష్, కే వీరన్న, ఎస్ డి రంజాన్, కొత్తపల్లి రఘు, టి యు సి ఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, బొల్లి రవి మహేష్ ఉమా, కుమార్, నరేష్, వీరస్వామి దుర్గారావు, వెంకట బాయ్, మధు, బందారు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం. కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు మంగళవారం జియం కార్యాలయంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూ జియం రామస్వామి మాట్లాడుతూ ఇల్లందు జియం ఆఫీసులోని ఎన్విరాన్మెంట్, ఏరియా హాస్పిటల్, జెకె 5 ఓసి లలో కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించిన అనంతరం నియామక ఉత్తర్వులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకె ఓసీ పిఒ కృష్ణ మోహన్, ఏరియా హాస్పిటల్ డా. కశ్యప్, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి జి. సుధాకర్, కె. సాయి స్వరూప్, క్లర్క్ ఉపేందర్, శ్రీనివాస్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో మైనార్టీ కళాశాల విద్యార్థినిల ప్రభంజనం

**అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

మంగళవారం విడుదల కాబడిన ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలలో అశ్వారావుపేట మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థినిలు ప్రభంజనం సృష్టించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపిసి విద్యార్థిని పి స్వాతి 986మార్కులు సాధించి ప్రథమ స్థానం, కె ప్రసన్న 984 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. అదే విధంగా బైపిసి నుండి ఎల్ చేతన 981మార్కులతో ప్రథమ, ఎండి ఆసిఫా 921 మార్కులతో ద్వితీయ స్థానాలు సాధించారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపిసిలో ఆర్ అపర్ణ 461మార్కులతో ప్రథమ, వై నవ్యశ్రీదుర్గ, సాయిస్ఫూర్తి 454మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపిసిలో ఎస్ ఉష 428 మార్కులతో ప్రథమ, పి వాణి 420 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కాగా ద్వితీయ సంవత్సర 88శాతంతో, ప్రథమ సంవత్సరం 80శాతంతో ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.






# ప్రతీ విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండా లక్ష్యాలు సాధించాలి

**- ఐటిడిఎ పిఓ రాహుల్**

**- మండల విద్యార్థినికి ల్యాప్‌ట్యాప్ అందజేసిన పిఓ**

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

ప్రతీ విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండా అనుకున్నది సాధించేవరకూ ప్రయత్నిం చేస్తూ లక్ష్యాలు సాధించాలని భద్రాచలం ఐటిడిఎ పిఓ బి రాహుల్ పేర్కొన్నారు. మంగళవారం తన చాంబర్‌లో అశ్వారావుపేట మండలం వేదాంతపురంకు చెందిన విద్యార్థిని వాసం గాయత్రి భద్రాచలం టిటిడబ్ల్యూ ఆర్ఎస్ కళాశాలలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకూ చదివి, బిటెక్ గేట్ ఎంట్రన్స్ రాసి 32మార్కులో ఉత్తీర్ణత పొంది 8300ల ర్యాంకు రావడంతో బిటెక్ సీటు దక్కింది. దీంతో గోకరాజు గంగరాజు ఇంజనీరింగ్ కళాశాల హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్ కమ్యునికేషన్ మొదటి సంవత్సరం చదువుతుంది. కాగా ఆ విద్యార్థినికి ఐటిడిఎ రిలీఫ్ ఫండ్ నుండి రూ.54,500ల విలువగల ల్యాప్‌ట్యాప్‌ను ఐటిడిఎ పిఓ అందజేశారు.



ఇంజనీరింగ్‌లో మంచిగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఆ విద్యార్థిని పై చదువులు చదవడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడానికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ డేవిడ్‌రాజు, విద్యార్థిని తల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఉత్తమ పలితాలు సాధించిన వికెడివి

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**






ఇంటర్ పరీక్షా ఫలితాలలో స్థానిక వికెడివి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో లక్కదాసు సంధ్య 993మార్కులు, శీమకుర్తి అన్విత 992మార్కులు, వర అంజలి 990 మార్కులు, దండి లావణ్య 990 మార్కులు, బైపిసిలో పమిడి వర్షిణి 993మార్కులు, సుమశ్రీ 989మార్కులు, సిఇసిలో జాహ్నవి 908 మార్కులు, ఎంపిసి ప్రథమ సంవత్సరంలో తోట గీతాంజలి 466 మార్కులు, బైపిసిలో శుభశ్రీ 436 మార్కులు, సిసిసిలో వరప్రసాద్ 477 మార్కులు సాధించారు.

## ఇంటర్ విద్యార్థులకు ఎమ్మెల్యే జారె సూచన

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**



మంగళవారం ఇంటర్ ఫలితాలు విడుదల కాబడిన నేపధ్యంలో ఎమ్మెల్యే జారె విద్యార్థులు పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించిన వారు వారి విద్యా భవిష్యత్ కోసం అడుగులు వేస్తారని, ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థులు మరలా పరీక్షలు రాసి వారి భవిష్యత్ కోసం ప్రయత్నం చేస్తారని అన్నారు. కావున తల్లిదండ్రులు మీ పిల్లలు ఉత్తీర్ణత కాకపోతే వారికి పక్కనే ఉండి ధైర్యం చెప్పాలని అన్నారు. విద్యార్థులు ఫెయిల్ అయితే క్షణికావేశంలో తొందరపడవద్దని, మీ తల్లిదండ్రులకు కడుపు కోతకు కారణం కావద్దని జీవితంలో సక్సెస్, ఫయిల్యూర్ సహజమన్నారు.

## జనన మరణ ధృవపత్రాలకు మీసేవలో దరఖాస్తు చేసుకోండి

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**



జనన, మరణ ధృవపత్రాలకు మీ సేవలో దరఖాస్తులు చేసుకోవాలని అశ్వారావుపేట మున్సిపల్ కమీషనర్ సుజాత పేర్కొన్నారు. మంగళవారం మీడియాతో ఆమె మాట్లాడుతూ అశ్వారావుపేట మున్సిపాలిటీగా నూతనంగా ఏర్పడిన కారణంగా సాంకేతిక కారణంగా జనన మరణ ధృవపత్రాలతో పాటు గృహ యజమానులకు అందించే అనమతులు జాప్యం జరిగిందన్నారు. కావున ధృవపత్రాలను పొందేందుకు మీ సేవల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని దరఖాస్తులు చేసుకున్న రెండు రోజులలో ధృవపత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. 2020-21 ఎల్ఆర్ఎస్ కొరకు చేసుకున్న దరఖాస్తుల నుండి మున్సిపాలిటీకి రూ.1కోటి వరకూ వసూలు చేయడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాల కారణంగా ప్రజలకు సేవలలో జాప్యం జరిగిందని ప్రజలు అర్థం చేసుకొని మున్సిపల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నందిపాడులో అఖిల భారత ఐక్య రైతు మహాసభ

**అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘ మహాసభ నిర్వహించారు. ఈ సభలో బుర్ర వెంకన్న, బాణోత్ ధర్మ మాట్లాడుతూ దేశంలో రైతాంగ పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరవిలాగా ఉందని అన్నారు. రైతులు ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం 11 మంది సభ్యులతో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పండా ముత్యాలు, కార్యదర్శిగా గొంది లక్ష్మణ్, కోశాధికారిగా కంగాల కన్నయ్య నియామకం కాబడ్డారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, భీమయ్య, భూలక్ష్మి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో లెనిన్ జయంతి

**దమ్మపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**



కామ్రేడ్ లెనిన్ జయంతిని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో మల్లారంకాలనీ, లింగాలపల్లి, జమేదర్‌బంజర, గురవాయిగూడెం, చిల్లగుంపు, పార్కెలగండి, కొత్తూరు, పాకలగూడెం, గొర్రెగుట్ట, గండుగులపల్లి, జగ్గారం గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ 1905 విప్లవం దెబ్బతిన్న తర్వాత విప్లవ పార్టీలు తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఎలా పురోగమించాలో విప్లవ పార్టీలు నేర్చుకోవాలని, రహస్యంగా ఎలా పనిచేయాలో, రహస్య పార్టీని ఎలా కాపాడుకోవాలో, ఎలా బలోపేతం చేయాలో నేర్చుకునే విధంగా కృషిచేశారని అన్నారు. కమ్యునిష్టు మహా ఉపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ ఆ దేశ ప్రజానీకాన్ని, కార్మికుల్ని, రైతులను విప్లవంవైపు నడిపించి రష్యాలో విప్లవం తీసుకువచ్చిన మహానాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, కాక రమేష్, చాపా ముత్యాలరావు, కుంజ కాంతారావు, రాముడు తదితరులు పాల్గొన్నారు.



## పోతినేని వెంకట్రావును పరామర్శించిన నాయకులు

**దమ్మపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లో వైద్య చేయించుకొని ఇంటిదగ్గర స్వగ్రామం దమ్మపేటలో విశ్రాంతి తీసుకుంటున్న పోతినేని వెంకట్రావును పలువురు నాయకులు పరామర్శించారు. మంగళవారం దమ్మపేటలో పోతినేనిని మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, దమ్మపేట మండల టిడిపి అధ్యక్షులు ఎండి వలీపాషా, అశ్వారావుపేట మండల టిడిపి అధ్యక్షులు నార్లపాటి శ్రీను తదితరులు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కెఎస్ఎం, క్రీస్తు జ్యోతి కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ఇంటర్ ఫలితాలు మంగళవారం వెలువడగా కెఎస్ఎం, క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల విద్యార్థులు అగ్రభాగాన నిలిచారు. కెఎస్ఎం విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మూడు ర్యాంక్‌లు సాధించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరం నుండి కె. పూజిత 993/1000, ఎండి రజీమున్ బేగం 991/1000, కె. శరణ్య 990/1000, బైపిసి నుండి ఎం.జ్యోతి 980/1000, ప్రథమ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో తాళ్ళూరి ప్రణవి 460/500, జి. శిరీష 459/500, జ్యోతి, హాస్నిక 458/500 మార్కులు సాధించడం పట్ల కళాశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, డైరెక్టర్ శ్రావణి, ఏఓ యాచమనేని శశాంక్ అభినందించారు. అలాగే క్రీస్తు జ్యోతి కళాశాలలో ద్వితీయ సంవత్సరం విభాగంలో ఏ. అఖిల్ 970/1000, ఆర్. సిందు 963/1000, బైపిసి నుండి ఏ. పల్లవి 981/1000, నంబూజ 945/1000 మార్కులు సాధించడంతో క్రీస్తు జ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ కె. థామస్, ఎం. శ్రీకాంత్, అధ్యాపక బృందం అభినందించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పలు సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన సండ్ర



**పెనుబల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలపై సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎమ్మెల్సీ తాతా మధుసూధన్‌తో కలిసి నియోజకవర్గంలోని మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిశారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల జాబితాలో గత ప్రభుత్వంలో గృహ లక్ష్మి పట్టాలు పొంది, పనులు ప్రారంభించుకుని నిర్మాణ దశలో ఉన్న ఇళ్ళను కూడా ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల జాబితాల్లో చేర్చాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. అదే విధంగా నియోజకవర్గంలో డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాల్లోనూ, ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనూ రాజకీయ నాయకులు అత్యుత్సాహం చూపుతూ రైతులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ కొనుగోలు కేంద్రాల దగ్గర రాజకీయం చేస్తున్నారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పలు కొనుగోలు కేంద్రాల్లోని గ్రామ దీపికలను రాజకీయ దురుద్దేశంతో కొనుగోలు కేంద్రాల బాధ్యతలను తప్పించి, తమ పార్టీకి అనుకూలమైన అర్హత లేని వారికి కొనుగోలు కేంద్రాల బాధ్యతలను అప్పజెప్పారని ఫిర్యాదు చేశారు. 1638సన్న రకం వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో కాటాలు వేయడం లేదని, రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని సమస్యపై దృష్టి పెట్టి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. సండ్ర వెంట పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, పెనుబల్లి మాజీ జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, పెనుబల్లి మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు టివి. రామారావు తదితరులున్నారు.

## ఉద్యమకారుల ప్లీనరీకి తరలివెళ్ళిన ఉద్యమకారుల సంఘ నాయకులు



**తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

సికింద్రాబాద్ సీతాఫలం మండేలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ప్లీనరీకి స్టీరింగ్, కమిటి చైర్మన్ డాక్టర్ కెవి. కృష్ణారావు, పెళ్ళూరి విజయ్ కుమార్, ఖమ్మం పట్టణ కార్యదర్శి గద్దె వెంకట రామయ్య, తల్లాడ మండల అధ్యక్షులు రావుల గోపయ్య గౌడ్ ఆధ్వర్యంలో రేగళ్ళ శ్రీనివాసరావు, జూలూరుపాడు మండల అధ్యక్షులు వెంకటప్పయ్య, దామల్ల జయ, కార్యవర్గ సభ్యులు, కృష్ణ సభ్యులు శ్రీనివాస్, శ్రీను, స్వామి, కోటయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**వైరారూరల్, ఏప్రిల్22, ప్రభాతవార్త:**



వైరా మండల కేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. నర్సరీ నుండి 7వ తరగతి వరకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నర్సరీ నుండి 7వ తరగతి వరకు గల విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ద్వారా మంచి ఉల్లాసాన్ని అందించడానికి ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇందుకు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వేడుకల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఇంత చిన్న పిల్లలకి గ్రాడ్యుయేషన్ డే అనేది మేము ఎప్పుడూ చూడలేదు. డిగ్రీలు చదువుతూనే గ్రాడ్యుయేట్ పట్టా ఇచ్చేవాళ్ళు. అన్ని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ పాఠశాల మాత్రం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేని ఏర్పాటు చేసి వాళ్ళని ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. పిల్లలు ఇంత చిన్న వయసులోనే జనరల్ నాలెడ్జ్ సంబంధించిన విషయాలు నేర్చుకోవడం చాలా అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

**తల్లాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :**

తల్లాడ సొసైటీ కార్యాలయం వద్ద అఖిల పక్షం రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. రైతుల నుండి కొనుగోలు చేసి మిల్లులకు తరలించిన నేపథ్యంలో కొంత మంది మిల్లర్లు తేమ శాతం ఉందని, క్వింటాకు 4 కేజీలు తరుగు తీస్తేనే ధాన్యం నింపుకుంటామని చెప్పడంతో అఖిల పక్షం నాయకులు దుండేటి వీరారెడ్డి, కూచిపూడి వెంకటేశ్వర్లు, అయినాల రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు సొసైటీ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లర్లపై అధికారల పర్యవేక్షణ కొరవడిందని, తల్లాడ రైతుల ధాన్యాన్ని ముదిగొండ, పెనుబల్లి మండలాలకు తరలించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. సొసైటీలు లాభం కోసమే చూస్తున్నాయే తప్ప రైతుల సంక్షేమానికి పాటు పడటం లేదని నాయకులు ఆరోపించారు.

## చదువుల తల్లి సరస్వతీ పుత్రిక

### - ఇంటర్లో మండల టాపర్‌గా నిలిచిన దివ్యశ్రీ

**కారేపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**



తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షతో ఆర్థికంగా ఎదుర్కొంటున్న తండ్రి చిన్నతనంలోనే చనిపోయిన మొక్కవోని దీక్షతో తల్లికి అండగా ఉంటూ విద్యపై దృష్టి సారించిన చదువుల తల్లి సరస్వతి పుత్రిక మాదారం గ్రామానికి చెందిన దివ్యశ్రీ మండల టాపర్ గా నిలవడం విశేషం. కార్పొరేట్ స్థాయి కళాశాలల్లో చదువుకునేందుకు స్తోమత లేక ఆర్థికపరంగా ఇబ్బందులు ఉన్న క్రమంలో దృఢ సంకల్పంతో మంచిర్యాంకు సాధించాలని లక్ష్యంతో కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మంచిర్యాంకులు వస్తాయని నిరూపించిన దివ్యశ్రీ. వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన కోయిల వెంకటేశ్వర్లు సురాంబకు కూతురు దివ్యశ్రీ కొడుకు ఉన్నారు. 12 సంవత్సరాల క్రితం తండ్రి మృతి చెందడంతో కుటుంబం నానా ఇబ్బందులకు గురైంది. ఈ క్రమంలో తల్లి రోజువారి కూలి పనులు చేసుకుంటూ పిల్లలను చదివిస్తుంది. తల్లి ఆశయాలను సాధించాలని సంకల్పంతో దివ్యశ్రీ మాదారం జెడి ఏవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫస్ట్ క్లాస్ నుండి పదవ తరగతి వరకు చదివి 9.3 పాయింట్లు సాధించారు కారేపల్లి లో గల ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం నందు 470 మార్కులకు 464 మార్కులు సాధించారు మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 1000 మార్కులకు 984 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు పొందడం విశేషం. మాదారం గ్రామస్తులు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం దివ్యశ్రీ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేయాలి

### - సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ

**కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**



మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండల కేంద్రం, ముచ్చర్ల గ్రామంలో ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘ నంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ముచ్చర్ల గ్రామంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు. కామేపల్లి మండల కేంద్రంలో కామేపల్లి సబ్ డివిజన్ నాయకులు ఆం గోతు లాలు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కోలా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రా ష్ట్ర,దేశ వ్యాప్తంగా ఉన్న ప్రగతి శీల శక్తులు, విప్లవకారులు ఐ క్యం కావలసిన అవసరం ఉందన్నారు. ప్రజలందరూ చైతన్యంతో నూతన ప్రజా స్వామిక విప్లవమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కామేపల్లి సబ్ డివిజన్ నాయకులు కోలా అప్పారావు, సిరిపురపు సూర్యం, ఆంగోతు లాలు, సోమనబోయిన ఉపేందర్, గుగులోతు భీమ్ సింగ్, కోలా దర్గయ్య, ధర్మసోత్ రా ము, జర్పల సామ్యా నాయక్, రాము, జంగం వెంకన్న, కోలా జగదీష్, ప్రసాదు, సాయిలు, చిన్న, నాగయ్య, రమేష్, వీర భద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుండి కల్లూరు గ్రామపంచాయతీ కాదు.. మున్సిపాలిటీ..

**- నెరవేరిన చిరకాల స్వప్నం...**

కల్లూరు, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త):

ఎన్నాళ్లో వేచిన హృదయం అన్నట్లుగా.. కల్లూరు మున్సిపాలిటీ కావాలని ప్రజలు కోరుకుంటున్న వైరా, అశ్వారావుపేట లాంటి వాటిని మున్సిపాలిటీగా చేసిన ఎప్పటినుండో ప్రసిద్ధి చెందిన కల్లూరు పట్టణం పంచాయతీ గానే మిగిలిపోయింది. కల్లూరు ముద్దుబిడ్డ రెవెన్యూ మంత్రి పొంగులేటి మంత్రి కావడం, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద సహకారం అందించడంతో బిల్లులను అసెంబ్లీ, శాసనమండలిలో ప్రవేశపెట్టడం... గవర్నర్ రాజ పత్రం ఎప్పుడు వస్తుంది కల్లూరు మున్సిపాలిటీ అవుతుందా? మున్సిపాలిటీ లోనే ఎన్నికలు జరుగుతాయా? సందేహాలు ఉన్న ప్రజలకు గవర్నర్ రాజ పత్రం గెజిట్ రిలీజ్ కావడంతో కల్లూరు ప్రజలు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మంత్రి




తుమ్మలకు సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కు, కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు చెబుతూ కల్లూరు ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారు.




## కొత్తగూడెం కార్పోరేషన్‌కు ముగిసిన తుది అంకం

**- గెజిట్ జారీ చేసిన రాష్ట్ర గవర్నర్**

**- హర్షం వ్యక్తం చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు**

**- ఎమ్మెల్యే కూనంనేని అభినందనల వెల్లువ**

కొత్తగూడెం, ఏప్రిల్ 22 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు, సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కృషి తుది అంకానికి చేరింది. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆమోద తీర్మానం చేసిన చేసింది. ఈ తీర్మానంపై రాష్ట్ర గవర్నర్ మంగళవారం గెజిట్ జారీచేశారు. గెజిట్ జారీతో దాదాపు కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయినట్లే, త్వరలో ప్రభుత్వం నుంచి జీవో జారీ కానుంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుపై గెజిట్ జారీ కావడంతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటి రెడ్డికి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు, ఇతర అధికారులకు కూనంనేని ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుకు యెనలేని కృషి చేసిన కూనంనేని సాంబశివరావు కు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

## సింగరేణిలో సమస్యల పరిష్కరించండి...

**- టీబిజీకేఎస్ నేతలు**

సత్తుపల్లి ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):



సింగరేణిలో నెలకొన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ దశల వారి పోరాటంలో భాగంగా మంగళవారం సత్తుపల్లి లోని కిష్టారం ఓసీ నీ ఆ సంఘం నేతలు సందర్శించారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజిరెడ్డి, కాపు కృష్ణ, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆదేశాల మేరకు కిష్టారం ఫిట్ సెక్రెటరీ ఆంజనేయులు బ్రాంచ్ సెక్రటరీ అశోక్ లు మేనేజర్ బుడగం రామకృష్ణ అడిషనల్ మేనేజర్ బాబుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందజేయడం జరిగింది. ఈ దిగువ తెలిపిన డిమాండ్ పరిష్కరించాలని వారు కోరారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గ గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం. సింగరేణిలో నూతన బొగ్గ గనుల ఏర్పాటు. సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గ గనుల వేలంలో పాల్గొనవద్దు. సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి.రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి, వంటి డిమాండ్లతో... వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి బి జి కే ఎస్ యూనియన్ సెంట్రల్ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, పిట్ సెక్రటరీ ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రటరీ అశోక్, కమల్ పాషా,బుర్రిభాస్కర్,రాజు,వెంకటేశ్వర్లు, యు వెంకటేశ్వర్లు కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ ప్రారంభించిన డాక్టర్ మట్ట

సత్తుపల్లి ఏప్రిల్ 22 (ప్రభాతవార్త :



సత్తుపల్లి పట్నంలో టెక్నో వోకేషనల్ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ 45 రోజుల కోర్సును రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో ఇంగ్లీష్ అనేది చాలా ప్రాముఖ్యమైనది, దీని ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా స్థిరపటానికి, ఇంగ్లీష్ అనేది చదువులకు పునాది లాంటిది సత్తుపల్లి నియోజకవర్గ లో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులను ఈ చక్కని అవకాశాన్ని ఉపయోగించుకొని సెలవల్లో ఇంటిదగ్గర ఎండల్లో ఉండకుండా ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ ఉచిత కోచింగ్ చూసుకుంటున్న జొన్నలగడ్డ రాజు వారి బృందానికి డాక్టర్ మట్టా దయానంద్ అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులకు ఎక్కడ రాజీ లేకుండా సెలవులు ఇంగ్లీష్ పై వాళ్ళు పట్టు వచ్చేలా చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జొన్నగల్ల రాజు మాట్లాడుతూ 16 సంవత్సరాల ఇంగ్లీష్ పై అనుభవం ఉన్న అధ్యాపకులచే సత్తుపల్లిలో తొమ్మిది గంటల నుంచి 12 గంటల వరకు ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, దొడ్డ శీను వాసరావు , కళాశాల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి, విజినరీ డైరెక్టర్ ఖమ్మంపాటి రామకృష్ణ, విజినరీ పాల్ సెట్ డైరెక్టర్ జె ఎస్ వి ప్రసాద్, అధ్యాపకులు ఎండిరేష్మ, రజిత, గోపాలరావు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పోరాట దినం మేడేను ఘనంగా జరపాలి

**- చిరు వ్యాపారులకు సీపీఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుంది**

**- వ్యాపార సముదాయాల్లో సౌకర్యాలు కల్పించాలి**

**- చిరు వ్యాపారుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం, ఏప్రిల్ 22 - (ప్రభాతవార్త):

ప్రపంచ కార్మికుల పర్వదినం మేడేను చిరువ్యాపారులు ఘనంగా నిర్వహించాలని సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. కూరగాయల మార్కెట్ సెంటర్లో మంగళవారం జరిగిన కూరగాయలు, పండ్ల వ్యాపారాలు, పూల వ్యాపారాలు, ఇతర చిరు వ్యాపారుల సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడ నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ చిరు వ్యాపారులకు నాటి నుంచి నేటి వరకు సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉందని, పేద వ్యాపారుల సంక్షేమం, వ్యాపార సముదాయాలకు కావాల్సిన సౌకర్యాలు, సౌకర్యాలకోసం సిపిఐ, ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించుకున్నామని, మరింత అభివృద్ధికోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. వ్యాపారులు సమిష్టిగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో వ్యాపారుల సంఘం నాయకులు టి. లక్ష్మీనారాయణ, అంజాద్, రహమాన్, ముక్రం, బర్కత్, అక్బర్, సత్యనారాయణ, శ్రీను, రాము, నాయుడు, లక్ష్మీనారాయణ తదిరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల హవా

పెనుబల్లి, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):





ఇంటర్ ఫలితాలలో పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల హవా కొనసాగింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో 80 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం లో 80 మంది విద్యార్థులు వ్రాయగా 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫస్ట్ ఇయర్ బైపిసి నుండి వర్దబోయిన మోహన్ ప్రియ 971/1000, ఎంపిసి నుండి సొంగ స్పందన 950/1000, ఎంపిసి నుండి కొల్లిపాక జీవన 949/1000, ఎంపిసి నుండి కొప్పుల గౌతమ్ 945/1000, సిఈసి నుండి కాక యోజిత 822/1000, సీఈసీ నుండి బాణోతు కృష్ణ త్రిష 821/1000 మార్కులు సాధించి కాలేజీ టాపర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# రైతులకు జవాబుదారీతనం పెంచేందుకు భూ భారతి చట్టం

**-భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్ ఎం.రాజేశ్వరి, స్పెషలాఫీసర్ రమేష్ వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్తః





భూసమస్యలు పరిష్కరించి రైతులకు జవాబుదారీతనం పెంచేందుకు భూ భారతి చట్టంను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి, స్పెషలాఫీసర్ రమేష్ వెల్లడించారు. భూ భారతి చట్టంతో భూసమస్యల శాశ్వితంగా పరిష్కారం అవుతాయని వారు చెప్పారు. భూసమస్యల పరిష్కారానికి ప్రజలు ధరఖాస్తులు చేసుకోవాలని వారు చెప్పారు. మంగళవారం అజయ్‌తండా, బైరవునిపల్లి గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను స్పెషలాఫీసర్ రమేష్ తనిఖీ చేసారు. అలాగే, చెన్నారం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సును భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం.రాజేశ్వరి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా భూసమస్యలకు సంభందించి ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిష్టర్‌లు, ధరఖాస్తుదారులకు ఇస్తున్న రసీదులు, ఏయే సమస్యలపై ధరఖాస్తులు వస్తున్నాయనే విషయాలను వారు పరిశీలించారు. రైతులతో సమస్యలను అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టం పై ప్రజలకు వారు అవగాహన కల్పించారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్దం అయ్యేలా భూ భారతి చట్టం ఉందని వారు తెలిపారు. బైరవునిపల్లి గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలకు సంభందించి 82 ధరఖాస్తులు, అజయ్‌తండా గ్రామానికి సంభందించి 4 ధరఖాస్తులు, చెన్నారం గ్రామానికి సంభందించి 54 ధరఖాస్తులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆరైలు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, పలువురు అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక.....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..
- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి..
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి..
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి..
- ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 రాయితీ గడువు పొడిగింపు ఉండదు..

కొత్తగూడెం, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:





పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫిరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలనిగ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25 రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస 25 రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో పి డి హౌసింగ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో వీరస్వామి
- జుజ్జులరావుపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం
- విద్యార్థుల ఫొటోతో క్యాలెండర్ ఆవిష్కరణ

కూసుమంచి, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త) :



మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఫోటోతో క్యాలెండర్ మండల ఎంఈఓ వీరస్వామి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రవీందర్ రెడ్డి చే ఆవిష్కరణ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ...గవర్నమెంట్ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని, దీనిని ప్రతి తల్లిదండ్రులు గమనించి మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మాట్లాడారు. తదనంతరం పాఠశాల విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ చైర్మన్ సుభద్ర, గ్రామ సెక్రెటరీ రవిశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, ఉపాధ్యాయులు యాకయ్య, సునీత, వీరబాబు, పద్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురకుల కళాశాలలో 90శాతం ఉత్తీర్ణత

నేలకొండపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్తః

2024-2025 విద్యా సంవత్సరంకు గాను ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలలో నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల నందు 90శాతం విద్యార్థినులు ఉత్తీర్ణతను సాధించారు. 73 మంది విద్యార్థులకు గాను 66మంది విద్యార్థినులు ఉత్తీర్ణులైనారు. ద్వితీయ శ్రేణిలోఎంపిసి విభాగంలో విద్యార్థిని జి.రూపాశ్రీ 984/1000, విద్యార్థిని సిహెచ్.రమ్య 970/1000 మార్కులు సాధించారు. అలాగే, సెకండ్ బైపిసిలో విద్యార్థిని శిల్పావిరాళి 963/1000, విద్యార్థిని ఎం.ప్రవల్లిక 937/1000, విద్యార్థిని ఎస్.సమీర 937/1000 మార్కులు సాధించారు. అంతేకాక, ప్రథమ సంవత్సరంలో ఫస్ట్ ఎంపిసి, ఫస్ట్ బైపిసి విభాగ ంలో 77 మంది విద్యార్థినులకు గాను 64మంది విద్యార్థినులు ఉత్తీర్ణులై 83శాతం ఘనత సాధించారు. దీనిలో ఫస్ ఎంపిసిలో విద్యార్థినులు పి.ధనలక్ష్మీ 468/470, ఎం.ధరణి 465/470, ఏ.నిఖిల 463/470 మార్కులు సాధించారు. అదే విధంగా ఫస్ట్ బైపిసిలో జి.వెన్నెల 427/440, బి.సుజన 424/440 మార్కులు సాధించినట్లు నేలకొండపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కే.పద్మావతి తెలిపారు. అంతకాక, 2024-2025 విద్యా సంవత్సరంకు గాను ఇంటర్మీడియేట్ పరీక్షా ఫలితాలలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రథమ సంవత్సరంకు గాను 117 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 75 మంది =ఉత్తీర్ణులై 64శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరంకు గాను 124 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 78 మంది ఉత్తీర్ణులై 63శాతం సాధించినట్లు ఆకళాశాల ప్రిన్సిపాల్ లింగా వెంకటేశ్వర్లు తెలిపారు.






# తెలంగాణ ఇంటర్ ఫలితాతల్లో
# నలంద కొత్తగూడెం విద్యార్థుల విజయకేతనం
























*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:* నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో స్టేట్ టాప్ మార్కులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాప్‌గా శ్రీనలంద జూనియర్ కాలేజీ విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల చైర్మన్ ఎంవీ చౌదరి మాట్లాడుతూ... జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ విభాగాల్లో రాష్ట్రస్థాయి టాప్ మార్కులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. సంవత్సరం మొత్తం కేవలం ఇంటర్మీడియట్ మాత్రమే చదివే విద్యార్థులతో పోటీ పడుతూ జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతూ ఈ స్థాయి మార్కులు సాధించడం శ్రీనలంద అకాడమిక్ ప్రోగ్రామ్స్ విశిష్టతగా పేర్కొన్నారు.

జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను టి.ప్రవళిక 467 ఆర్కులు, పవన్ శంకర్ 466 మార్కులు, ఉత్కర్ష్ 466, ఇస్లావత్ నాగరాజు 466, డి.యశస్విని 465 మార్కులు, సాయి మధుమిత 465 మార్కులు సాధించారు. 460 మార్కులకు పైగా 28 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ బైపీసీలో తస్నీరు మైత్రి 440 మార్కులకు గాను 436 మార్కులు, బి.వినీల 435 మార్కులు, చేతనలక్ష్మీ 434 మార్కులు, సహస్ర 434 మార్కులు, 425 మార్కుల పైన సాధించిన 9 మంది విద్యార్థులు. జూనియర్ ఎంఈసీ విభాగంలో గ్రంధి రంగా లహరి 500 మార్కులకు 487 మార్కులు, కొమ్మి సుమన్ 465 మార్కులు, భూమిక మక్కడ్ 450 మార్కులు, సీఈసీలో భూక్యా ఖుషిత 485, చల్లా వాసవి 441 మార్కులు సాధించారు.

సీనియర్ ఎంపీసీలో లిక్కి విశ్రుత్ వెయ్యి మార్కులకు గాను 994 మార్కులు, గొడుగు గ్రీష్మ 993 మార్కులు, ఆర్.ప్రసన్న లక్ష్మీ 991 మార్కులు, భూక్యా స్నేహా 991 మార్కులు, షేక్ రుబీనా 990 మార్కులతో టాపర్‌గా నిలిచారు. బైపీసీలో ఝాన్సీ 993 మార్కులు, భావనశ్రీలక్ష్మీ 991, ఎం.శ్రీవత్సల 991 మార్కులు, ఎండీ మహినూర్ 987, బి.ఉషశ్రీ 987 మార్కులు, జోగేందర్ 987, భార్గవి 985 మార్కులు సాధించారు. వీరిని కళాశాల చైర్మన్ ఎంవీ చౌదరి, సీఈవో చైతన్యకృష్ణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐవీ మల్లికార్జున్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో
# స్టెమ్‌స్పార్క్
# ప్రభంజనం

## డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు

*ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 22, ప్రభాత వార్త:*



శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యద్భుత ప్రతిభను కనబరిచి అత్యధిక మార్కులతో విజయ ధుందుభి మ్రోగించారు. ఐ.ఐ.టి., యన్.ఐ.టి. సీట్ల సాధనే లక్ష్యంగా స్థాపించిన స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ లో స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఇంటర్ ఫలితాలలో విద్యార్థులు ఎ.హర్షిత(467/470), సిహెచ్.హిమజ(466/470), పి.నాగసాయి అనిరుద్ వర్మ466, జి.గాయత్రి465 యన్.సిహెచ్.సుషాంక్465 వై.శ్రీరామ్465 బి.బ్రాహ్మణి464 మార్కులతో అత్యుత్తమైన ప్రతిభ కనబరిచి, 75 మంది విద్యార్థులకు గాను 450 పైగా 30, 425 పైగా 47 400 పైగా 57 విద్యార్థులు అత్యధిక మార్కులతో అత్యున్నత ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి మాట్లాడుతూ .. అత్యున్నత మార్కులు సాధించిన మరియు ఉత్తీర్ణులైన విద్యార్థులందరిని అభినందిస్తూ సామాన్య విద్యార్థులు కూడా అసామాన్య ఫలితాలను సాధించగలిగేలా కృషి చేస్తున్నామని వారు భవిష్యత్తులో జరగబోయే మేయిన్స్, అడ్వాన్స్, యం.సెట్. వంటి పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనబరచి ఐ.ఐ.టి., యన్.ఐ.టి. సీట్లను సాధించి తల్లిదండ్రుల ఆశయాలను సాధించడానికి స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ శ్రీనగర్ ప్రణాళిక బద్దంగా విద్యాబోధన చేస్తుందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో కృష్ణవేని కాలేజీ విద్యార్థుల ప్రతిభ











*లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:* మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కొత్తగూడెం కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను ఆర్. భువనకృతి 468 మార్కులు, పవిత్ర 468 మార్కులు, చందన 467 మార్కులు, అనన్య 465 మార్కులు, పూజశ్వీ 465 మార్కులు, ఆలియా నజ్రీన్ 465 మార్కులు, ఆర్య 465 మార్కులు, పరీష్ చౌదరి 465 మార్కులు, అఖిల్ 465 మార్కులు, ఎం.లక్ష్మిసాయి వర్ధన్ 465 మార్కులు సాధించారు. బైపీసీ గ్రూపులో 440 మార్కులకు గాను ప్రశస్త 437 మార్కులు, కరుణశ్రీ 437 మార్కులు, ఆయేషా 436 మార్కులు, జునేరా తమీన్ 435 మార్కులు, తౌఫిక్ 434, హేమశ్రీ 434, రాగిణి పాశ్వాన్ 433, సాయికీర్తన 432 మార్కులు, రూనే 432 మార్కులు, భవిత 431, ఆలీఫా 431, స్పందన 430 మార్కులు, పూజ 430 మార్కులు సాధించారు. అదే విధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో వెయ్యి మార్కులకు గాను హాసిని 994 మార్కులు, ప్రిమాంబిక 993 మార్కులు, సాయిసంజన 993 మార్కులు, బైపీసీ గ్రూపులో జ్యోత్స్న 994 మార్కులు సాధించారు. ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడమే కాకుండా ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీను జాతీయ స్థాయిలో 132వ ర్యాంకు సాధించాడు.

వీరిని డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి జగదీష్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, డీన్ రామారావు, ఏవో వెంకటరమణ, అధ్యాపకులను అభినందించారు.



## ప్రకాశం స్టేడియం సమస్యలు పరిష్కరించండి

### - స్టేడియంలో మీటింగ్లకు వ్యాపార అవసరాలకు ఇవ్వవద్దు

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 22 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలో ఉన్న 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన ప్రకాశం స్టేడియం సమస్యల లోగిళ్లలో కొట్టుమిట్టాడుతుందని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియంలో క్రీడాకారులు ఈవెంట్స్ చేసుకునేందుకు ఉదయం వాకింగ్ రన్నింగ్ చేసుకునేందుకు అనువుగా లేకుండా ఉంటుందని మందుబాబులకు అడ్డాగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకాశం స్టేడియం ను రాజకీయ సభలకు వ్యాపార సమావేశాలు కార్యక్రమాల కోసం ఇవ్వవద్దని ఆయన అన్నారు. ఉదయం పూట వాకింగ్ రన్నింగ్ కి ఇతర ప్రాక్టీసు చేసుకునేందుకు వస్తున్న క్రీడాకారులకు తీవ్ర సౌకర్యంగా ఉంటుండడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియంలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మందుబాబులు స్టేడియం ను ఉపయోగించుకోకుండా చూడాలని సింగరేణి ఈవెంట్స్



ఏ కాకుండా స్థానిక క్రీడాకారులు చేసుకునే అన్ని రకాల ఈవెంట్స్ కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా ఉపయోగించుకునేలా చూడాలని క్రీడాకారులను సింగరేణి ప్రోత్సహించాల్సిన అవసరం కూడా ఉందని ఆయన గుర్తు చేశారు. కార్మికుల శ్రమతో సింగరేణి నిలబడి ఉందని ఆ కార్మికుల పిల్లలు క్రీడాకారులుగా ఈ వందేళ్ళ స్టేడియం చరిత్రలో ఎంతోమంది ఈ ప్రాంతం నుంచి క్రీడాకారులుగా నిలదొక్కుకున్నారని అందులో సింగరేణి పాత్ర కూడా ఉందని ఆయన తెలిపారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించిన కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

### - అభినందించిన ప్రిన్సిపాల్ విద్యాసాగర్, అధ్యాపకులు

**కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**







కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థు లు ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలిచారు.కార్పొరేట్ కళా శాలల స్థాయిలో అజ్మీర వరలక్ష్మి 962/1000 మార్కులు,గంధసిరి వెన్నెల 942/1000 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, అధ్యాపకులు మంగళవారం అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీ,బైపీసీలో మొత్తం 13 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో ఆరుగురు 46 శాతం ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీలలో మొత్తం 18 మంది విద్యార్థులకు 14 మంది 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం హెచ్చీసీ లో నలుగురు విద్యార్థులకు గాను ఇద్దరు 50 శాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రథమ సంవత్సరంలో గణనీయమైన మార్కులు సాధించారు. ఆముదాల మానస 401/470 దేవండ్ల భవ్య 336/470, భూ క్య హరీష్ 290/470,ద్వితీయ సంవత్సరంలో కూడా గణనీయమైన మార్కులను విద్యార్థులు సాధించారు. అజ్మీర వరలక్ష్మి 962/1000, గంధసిరి వెన్నెల 942/1000, అంగోతు వెన్నెల 885 /1000, గుగులోతు ఈశ్వరి 873/1000,కేశగాని కుందన 837/1000,అతహూ సలాం 828/1000 మార్కులు సాధించారు.అత్యంత కఠినమైన సబ్జెక్టులుగా విద్యార్థులు భావించే మ్యాథ్స్ లో 90 శతం, ఫిజిక్స్ లో 83 శాతం కు పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం, ఫిజిక్స్ లో ఐదుగురు విద్యార్థులు నూరు శాతం మార్కులు సాధించడం కళాశాల ప్రత్యే కత.ఆయా సబ్జెక్టుల్లో విజయాలు సాధించిన విద్యా ర్థులను సబ్జెక్టు లెక్చరర్ లను ప్రిన్సిపల్ అభినందించారు.

## ఇంటర్ లో 78 శాతం ఉత్తీర్ణతను సాధించిన కామేపల్లి కేజీబీవీ జూనియర్ కాలేజీ విద్యార్థులు

**కామేపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

కామేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్ 78 శాతం ఉత్తీర్ణతను సాధించారని స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి మంగళవారం తెలిపారు.ప్రథమ సంవత్సరం సీఈసీ, ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూపులలో మొత్తం 33 మంది విద్యార్థినిలు పరీక్షలకు హాజరు కాగా వారిలో 24 మంది ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. 73 శాతం ఉత్తీర్ణతను వారు సాధించినట్లు తెలిపారు. 500 మార్కులు గాను సీఈసీలో హారిక 410, ఎం పి హెచ్ డబ్ల్యు లో భూతం అంజలి 476 మార్కులు సాధించినట్లు తెలిపారు.ద్వితీయ సంవత్సరంలో 40 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 31 మంది 78 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. 1000 మార్కుల గాను ఎం పి హెచ్ డబ్ల్యు లో తోట త్రివేణి 951 మార్కులు, సీఈసీలో కె. విష్ణు ప్రియ 868 మార్కులు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ స్వాతి వెల్లడించారు.

## అధికారం లేకున్నా ప్రజల పక్షాన బిఆర్ఎస్

### - వైరా మాజీ ఎమ్మెల్యే డా. చంద్రావతి

**కారేపల్లి ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** అధికారం లేకున్నా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షానే నిలబడుతుందని వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాణోత్ చంద్రావతి అన్నారు. కారేపల్లి లో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ జిల్లా, ఎల్కతుర్తిలో ఈనెల 27న ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రజోత్సవ సభను నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని వీక్షించేందుకు ఇప్పటికీ అన్ని పనులు పూర్తికావస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, డిక్లరేషన్ ల పేరుతో అధికారంలోకి వచ్చి వాటి అమలు మరిచి నేడు చతికిల పడిందన్నారు. హామీలు అమలుకు నోచుకోలేదని, పొంతనలేని వాగ్దానాలు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనపై ప్రజలు ఇంకా డైలమాలో ఉన్నారని పేర్కొన్నారు. పథకాల పేరుతో కాలయాపన చేయడం తప్పితే వాటిని అమలు చేయడంలో పాలకులకు శ్రద్ధ లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## చట్టాల సవరణతో కార్మికులకు తీవ్ర నష్టం

**దమ్మపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**



కార్మిక చట్టాల సవరణలతో కార్మికులకు తీవ్ర నష్టం పొంచి ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజె రమేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలపల్లి సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాల సవరణల వల్ల కార్మికులకు ప్రయోజన ఏమీలేదని అనేకసార్లు కార్మిక సంఘాలు నిరసన తెలిపినప్పటికి కేంద్ర ప్రభుత్వం పట్టుబట్టి సవరణలకు పూనుకుందని, కార్మిక చట్టాల ఉల్లంఘన అనేది యాజమాన్య వర్గాల జన్మహక్కుగా మారిందని అన్నారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని, లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ మే 20న దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జునరావు, కొప్పుల శ్రీను, రమణ, రాధ, సరోజిని, సంధ్య, సుజాత, జ్యోతి, ఈశ్వరమ్మ, శ్రీలత, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ సర్కార్




**దమ్మపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

ఎన్నికల సమయంలో ప్రజలకు కల్లబొల్లి కబుర్లు చెప్పి మాయ మాటలతో గద్దెనెక్కి 16 నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయకుండా రేవంత్ సర్కార్ ప్రజలను మభ్యపెడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించి రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఇంచార్జి తహశీల్దార్ వాణికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, పిల్లి నాయుడు, రావుల శోభన్‌బాబు, కేశవరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దమ్మపేట హైస్కూల్ వార్షికోత్సవం

### - పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని అన్నారు. ఇందులో భాగంగా పాఠశాలకు కావల్సిన అవసరాలను క్షుణ్ణంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంపిపి పానుగంటి సత్యం జ్ఞాపకార్థం ప్రతీఏడాది ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అందజేసే రూ.5వేల నగదును ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, పానుగంటి లక్ష్మణ్‌గౌడ్, గోరె, పాకనాటి శ్రీనివాసరావు, రాంబాబు, గోపిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మండల విద్యార్థుల ప్రతిభ

**కారేపల్లి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదలచేసిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాల్లో మండల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో కె.జ్యోష్ణ 456,బైపీసీలో నందిని 413,సీఈసీలో ఆశ 410 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించగా, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో కే దివ్య శ్రీ 984,బైపీసీలో కే కావ్య933,సీఈసీలో అశ్విని 955 మార్కులు సాధించారు.కేజీబీవీ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్ వైశాలి 461,బైపీసీలో పసుపులేటి గాయత్రి 401,ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎం అంజలి 461,బైపీసీలో భూక్య అఖిల 941 మార్కులు సాధించగా..కళాశాల మొదటి సంవత్సరంలో 95శాతం,ద్వితీయ సంవత్సరంలో 97శాతం ఉత్తీర్ణత సాధించింది.అలాగే మైనారిటీ గురుకుల బాలికల కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఎస్.కె హసీనా 462,బైపీసీలో బీ.రీనా 428 మార్కులతో మొదటి ర్యాంకులు సాధించగా,ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్కె షైనుష బేగం 981 మార్కులు,బైపీసీలో జి దివ్య 987 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీలో ద్వితీయ సంవత్సరంలో పి.విక్రమ్ 929 మార్కులతో మొదటి ర్యాంకు సాధించగా,ఎంపిహచ్ డబ్ల్యూ మొదటి సంవత్సరంలో478 మార్కులు సాధించి కాలేజీ టాపర్లుగా నిలిచారు.మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్,అధ్యాపకులు అభినందనలు తెలిపారు.







